ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
ప్రతివారమూ ప్రచురింపబడే
పొలిటికలు, వ్యంగ్యచిత్రాలు,
మీకు గిలిగింతలు పెడతాయి
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd No. M 1118

సంపుటం 48 సంచిక 52

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

అన్ని శుభదినములలో బహూకరించుటకు
ప్రత్యేక పుస్తకం
చిత్రములతో 128 పేజీలు
వెల రు. 2.50
పోస్టు ద్వారా రు. 3.35
శుభదిన ప్రేమకానుక
LIFCO., Madras-17; M/s M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; and Branches of M/s Venkatrama & Co.

సోమవారం 22-5-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

అమెరికా ప్రభుత్వంతో సంఘర్షణకు అలబామా రాష్ట్ర సంసిద్ధత

కేంద్ర సాయుధ బలాన్ని అరెస్టు చేస్తామని గవర్నర్ బెదిరింపు

జాతి విద్వేష కల్లోలాన్ని నివారించి శాంతి నెలకొల్పాలని శ్రీ కెనెడీ కృతనిశ్చయం

మాంగోమరీ (అలబామా), మే 22: జాతివివక్షత వ్యతిరేకులను తెల్లవాళ్ళు చావచితక గొట్టినందువల్ల ఉత్పన్నమైన అల్లకల్లోలాన్ని అదుపుచెయ్యడంకోసం అమెరికా ప్రభుత్వం పంపిన 400 మంది మార్షల్స్ వర్గకలహాలలో జోక్యం కలుగజేసుకొంటే వారిని అరెస్టుచేసి వేయగలమని అలబామా గవర్నర్ శ్రీ జాన్ పాటర్సన్ నిన్న హెచ్చరించారు.

పసుపు పచ్చ బ్యాడ్జీలను జబ్బలకు తగిలించుకుని, ఆయుధాలుచేత ధరించి ఫెడరల్ మార్షల్స్ నిన్నటి యిచ్చటకు వచ్చారు. శ్వేత, శ్వేతేతర జాతులమధ్య కలహాలు నిరాకరించేందుకై అమెరికా ప్రభుత్వం వీరిని పంపింది మొన్న జరిగిన వర్ణ కలహాలలో కనీసం 21 మంది గాయపడ్డారు. వారిలో ముగ్గురు చావుబ్రతుకులమధ్య వేలాడుతున్నారు.

వర్గకలహాల విషయంలో శాంతి స్థాపించే దళంగా మార్షల్స్‌ను తాము గుర్తించి వుండలేదని శ్రీ పాటర్సన్ ఫెడరల్ డిప్యూటీ అటార్నీ జనరల్ శ్రీ వైట్‌కు తెలియజేశారు. శాంతి భద్రతల రక్షణకు మార్షల్స్ కృషి చెయ్యడం తథ్యమని శ్రీ వైట్ గట్టిగా జవాబిచ్చారు.

వర్ణవివక్షత వ్యతిరేకులు అంతర రాష్ట్రబస్సులలో అలబామా గుండా ప్రయాణిస్తే వారిని అడ్డగించడం నిషేధిస్తూ ఫెడరల్ న్యాయమూర్తి శ్రీ ఫ్రాంక్ జాన్సన్ ఉత్తరవు జారీ చేశారు. అమెరికా ప్రభుత్వం న్యాయశాఖ అభ్యర్థనపై అది జారీ అయినది. వారు అలా ప్రయాణించకుండా రాష్ట్ర న్యాయమూర్తి శ్రీ వాల్టర్ జోన్స్ గత శుక్రవారంనాడు ఉత్తరువులు జారీచేసి వున్నారు.

ఎగువ సీలేరు పేచీపై చర్చలు

ఆంధ్రప్రభుత్వ ప్రతినిధి వస్తున్నట్లు ఒరిస్సారు తెలియదట

భువనేశ్వర్, మే 20: ఎగువ సీలేరు నిర్మాణముపై సంప్రదింపులు జరుపుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు యిక్కడికి వచ్చే ప్రతిపాదన గురించి ఒరిస్సా ప్రభుత్వానికేమీ తెలియదని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తోంది. ఎగువ సీలేరుపై ఆనకట్ట నిర్మించే విషయమయి ఒరిస్సాతో వచ్చిన పేచీ పరిష్కారానికి ఆ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడానికి ఆంధ్రప్రభుత్వాధికారులు పయనమయి వస్తున్నారన్న విషయం అందరికీ తెలిసినదే.

కిందటి నెల ఎగువ సీలేరుపై ఆనకట్ట నిర్మాణమునకు ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది.

ప్రకాశం అడుగుజాడల అనుసరణే ఉత్తమ సంస్మరణ

వర్ధంతిసభలో ముఖ్యమంత్రి ఉద్బోధ: స్మారకచిహ్నంఏర్పాటుపై తెన్నేటి సూచన

హైదరాబాద్, మే 22: ప్రకాశం పంతులుగారిలాంటి మహానాయకులు ఉత్తమ జ్ఞాపకచిహ్నము దేశసేవలో వారి అడుగుజాడలను అనుసరించటమేనని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న చెప్పారు.

ఆంధ్రకేసరి చతుర్థ వర్ధంతి సభిలో కూట్లాడుతూ ఇటువంటి వుత్సవాలను పార్టీ వ్యవహారంగా మార్చక జాతీయ నాయకులను గౌరవించే సార్వజనీన వుత్సవాలుగా పరిగణించాలని ముఖ్యమంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇల్లాచెప్పారు: "ప్రజలకోసము, రాష్ట్రం అభివృద్ధికోసము జీవితాన్నంతా ఆంధ్ర కేసరి ధారపోశారు. వారు చూపించిన మార్గమును అనుసరించటంమనవిధి. మంత్రులు అంతా వ్యతిరేకముగా వున్నా పేద ప్రజానీకము కోసము ముఖ్యమంత్రిగా వున్న కాలంలో పంతులుగారు పని చేశారు. అవసరమైతే చట్టాలను కూడా సవరించే వారు. ప్రజలకోసము ఏపనినైనా ధైర్యముగా చేసేవారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షోపన్యాసములో ఆంధ్రకేసరి జయంతి నాటికి అంటే ఆగస్టు 23 లోపల ఆంధ్రుల జాతీయ నాయకునికిస్మృతి చిహ్నం ఏర్పాటు చేయదలచినట్లు తెలియజేశారు.

"ఈ విషయమై ముఖ్యమంత్రితోను పబ్లిక్ వర్క్సు మంత్రితోను మాట్లాడాను. వారు భేయులు సంపూర్ణము సహకరిస్తామని అన్నారు. ఇందు నిమిత్తము సర్వపక్ష సంఘమును ఏర్పాటు చేస్తే బాగుంటుంది" అని శ్రీ విశ్వనాథం చెప్పారు.

కీయుతులు మాడపాటి హనుమంతరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, పి. సుందరయ్య, బావిలాల గోపాలకృష్ణయ్య, జి. యలమందారెడ్డి, వేదాల రామానుజస్వామి, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, కస్తూరి నారాయణమూర్తి, శ్రీమతి వై. సీతాకుమారి పంతులుగారి ప్రతిభి, వారి దేశసేవను గూర్చి మాట్లాడారు, శ్రీ ఎన్. వి. కొండాజీ ప్రకాశంగారిజీవితములో అనేకప్రముఖ సంఘటనలను వివరించారు.

ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. భవానీ ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

కచార్ జిల్లా శాసన సభ్యుల రాజీనామా

పోలీసు కాల్పుల పట్ల నిరసన: న్యాయ విచారణకు అస్సాంప్రభుత్వ నిర్ణయం

సిల్చార్, మే 21: "ఈనెల 19 న సిల్చార్ పట్నంలో శాంతియుతంగా ఉన్న జనసమూహంమీద ఏవిధమైన హెచ్చరిక గూడా లేకుండా పాశవికంగా జరిపిన పోలీస్ కాల్పులకు" నిరసన సూచకంగా కచార్ జిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు రాజీనామా యిస్తున్నట్లు తంతి వార్తలుపంపారు. ఈ కాల్పుల్లో 11 మంది మరణించటము, 50 మందిదాకా గాయపడటము జరిగింది.

రాజీనామాచేసిన శాసన సభ్యులు: కరీంగంజ్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రణేంద్ర మోహన్ దాస్, శ్రీమతి జ్యోత్స్నా చందా (కాం-సిల్చార్); శ్రీ విశ్వనాథ్ ఉపాధ్యాయ (పి. యస్. పి. కరీంగంజ్).

స్త్రీలు, పిల్లలతో సహా కచార్ సత్యాగ్రహులపై పోలీసులు జరిపిన అత్యాచారాలకుగూడా శ్రీ దాస్ నిరసన తెలియజేశారు.

మే 19 న జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ జరిపించాలని అస్సాంప్రభుత్వం నిర్ణయించింది.

అస్సాం ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖమంత్రి నిన్న సిల్చార్‌కు బయలుదేరి వెళ్ళినట్లు యీ సాయంత్రం యిక్కడ జారీచేయబడిన పత్రికా ప్రకటన పేర్కొన్నది. పరిస్థితుల నన్నింటినీ సమగ్రంగా పరిశీలించినమీదట యీ కాల్పులనుగురించి విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి నిశ్చయించారు.

ఈ విచారణ తగు విధిమైన వాతావరణంలో జరగటానికి వీలుగా పూర్తి ప్రశాంతతను తిరిగి నెలకొల్పటంలో తోడ్పడవలసినదిగా కచార్ ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కచార్ లో మే 19 న జరిగిన పోలీసు కాల్పులనుగురించి నిష్పాక్షికమైన విచారణ జరిపించవలసినదిగా రాజ్యసభలో కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా కోరారు.

ఈ కాల్పులకు బాధ్యులైన అధికారులను తక్షణం అధికారంలోనుంచి తొలగించి అటుతరువాత కఠినంగా శిక్షించాలని ఆయన సూచించారు.

అస్సాంప్రభుత్వ నిర్ణయం

సిల్లాంగ్, మే 21: సిల్చార్ లో మే 19 న జరిగిన పోలీసు కాల్పులపట్ల నిరసనగా కచార్ జిల్లా శాసనసభ్యులు రాజీనామా చేయడం తమ దృష్టికి వచ్చినదని అస్సాం ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ సంఘటనపై విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కచార్‌లో ఉద్రిక్త పరిస్థితి

సిల్లాంగ్, మే: 22 కచార్ జిల్లా అంతటా ప్రశాంతంగానే ఉన్నా పరిస్థితి బాగా ఉద్రిక్తంగా ఉన్నట్లు యిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాట్నా వడదెబ్బకు ఐదుగురి మృతి

పాట్నా, మే 21: పాట్నాజిల్లాలోని బీహార్ షరీఫ్ సబ్ డివిజన్‌లో గత పదిహేనురోజుల్లోను వడదెబ్బవల్ల మొత్తం అయిదుగురు చనిపోయినట్లు తెలియవచ్చింది. వీరిలో నిన్న చనిపోయిన 10 ఏళ్ళ బాలుడుకూడా వున్నాడు. చనిపోయిన వారిలో మరి ముగ్గురు బాలురు, రాజగిరి నివాసి ఒక వృద్ధుడు వున్నారు.

బీహారులో ఈ వేసవిలో వడదెబ్బవల్ల చనిపోయినవారిమొత్తం సంఖ్య 16.

బీహార్ షరీఫ్ సబ్-డివిజన్ లో బావులు, రిజర్వాయర్లు ఒక్కచుక్క నీరు లేకుండా ఎండిపోయాయి. పాటాలీపుత్ర జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇటువంటి పరిస్థితులే వున్నట్లు వార్తలు వస్తున్నాయి.

అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ భారతరాజధాని ఢిల్లీలో కొన్ని ప్రదేశాలను సందర్శించారు. ఆయన నగరంలో పురాతనమైన జామా మసీదు ప్రాంతానికి వెళ్ళినప్పుడు జనసమూహం స్వాగతమిచ్చిన దృశ్యం.

అలహాబాద్-ఆగ్రా రైలులో దోపిడి

కాన్పూరువద్ద పిస్తోలు కాల్చి డాక్టర్ కుటుంబాన్ని దోచుకున్న వైనం

ఆగ్రా, మే 21: అలహాబాద్ నుండి ఆగ్రాకువెళ్తున్న రైలులో ప్రయాణంచేస్తున్న డాక్టర్ బి. ఎల్. గుప్తా కుటుంబాన్ని నేటి ప్రాతఃకాలంలో నలుగురు దుండగులు పిస్తోళ్లతో బెదిరించి దోచుకున్నారు. ఈ ఆగడాన్ని అడ్డుకోబోయిన శ్రీ గుప్తా మేనల్లుని దుండగులు పిస్తోలుతో కాల్చి గాయపరచారు.

శ్రీ గుప్తా ఆగ్రా మెడికల్ కాలేజీలో ప్రొఫెసరు. భార్య, ఇద్దరు పిల్లలు, 19 సంవత్సరాల వయసుగల మేనల్లుడు, మరో సేవకుడితో సహా శ్రీ గుప్తా నిన్న రాత్రి 10 గంటలకు అలహాబాద్‌లో రైలు ఎక్కి ఆగ్రాకు బయలు దేరారు. బండి కాన్పూరు స్టేషన్‌లో ఆగినప్పుడు శ్రీ గుప్తా ప్రయాణం చేస్తున్న మూడవ తరగతి పెట్టెలోనికి ముగ్గురు నలుగురు యువకులు ప్రవేశించారు. పాంటు, షర్టులలో ఉన్న వీరు బండి బయలుదేరటంతోనే శ్రీగుప్తా కుటుంబంతో బాతాఖానీలో దిగారు. బండికాన్పూరుస్టేషన్ దాటి 25 మైళ్లు ప్రయాణం చేయగానే ఆ గంటకే యువకులలో ఒకడు తన జేబు నుండి ఒక నాటు పిస్తోలు తీసి నగలు, డబ్బు ఉన్నంతా ఇవ్వకలసిందని శ్రీ గుప్తా మేనల్లుని బెదిరించాడు. అంతలోనే మిగిలిన దుండగులు పిస్తోళ్లు తీసి డాక్టర్ను ఆయన భార్యను పేకబుసిరికట్టారు. డాక్టర్ మేనల్లుడు దుండగులను ఎదిరించబోగా వారిలో ఒకడు అతనిపై పిస్తోలు ప్రేల్చాడు. మిగిలినవారు డాక్టర్‌ను ఆయన భార్యను తిన్నవగలను డబ్బునూ ఊడబెరుక్కున్నారు. ఆ సమయంలో రైలు అతివేగంగా పోతున్నది. ఈ ఆగడం చూచిన పేరొక ప్రయాణీకుడు గొలుసు లాగాడు. ఐతే బండి మాత్రం ఆగలేదని ఇక్కడికిచేరిన రైల్వే పోలీసు సమాచారం వెల్లడించింది. ప్రక్క పెట్టెలలోని ప్రయాణీకులు ఈ ఘోరాన్ని చూచి పెద్దగా అరిచారుకాని ప్రయోజనం లేకపోయింది. రూరా స్టేషనువద్ద బండి వేగం తగ్గగానే దుండగులు కొన్ని నగలతో సహా బండినుండి దిగి వెళ్ళిపోయారు.

ఫౌంటాండ్ స్టేషన్‌వద్ద గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేశారు. డాక్టర్ మేనల్లునికి ఆగ్రాలో శస్త్ర చికిత్స జరిపారు. అతని పరిస్థితి సంతృప్తికరంగానే ఉంది.

ఆగ్రా కాన్పూర్ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేడమెట్లమీదినుంచి శ్రీ చాలిహా పాతు

వెన్నెముకకు దెబ్బలు

షిల్లాంగ్, మే 21: అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్ చాలిహా నిన్న సిల్చార్ లో రహదారి బంగాళా మేడమెట్లమీదనుంచి క్రిందపడ్డప్పుడు ఆయన వెన్నెముకమీద దెబ్బలు తగిలాయి.

దీనిమూలంగా ఆయనకు పట్టీలు వేయవలసి ఉంటుందనీ, బహుశః కొన్నిరోజులపాటు వదలకుండా విశ్రాంతి తీసుకొనవలసి రావచ్చునని తెలుస్తున్నది.

కచార్ పరిస్థితిని పరిశీలించటంకోసం శ్రీ చాలిహా, శ్రీ మెయినుల్ హాక్ చౌదరీలు ఆ జిల్లాలో పర్యటించి నిన్న యిక్కడికి తిరిగి వచ్చారు.

దక్షిణకొరియా కొత్త ప్రభుత్వం

జనరల్ చాంగ్ మంత్రి వర్గ పదవీ స్వీకారం

సియోల్, మే 21: దక్షిణకొరియాలో జనరల్ చాంగ్ మంత్రివర్గము నేటిఉదయం పదవీస్వీకారం చేసింది. ఆంతరంగిక ఆక్రమణ శక్తులను నిర్మూలించటము తన ప్రధాన కర్తవ్యంగా మంత్రివర్గము వెంటనే ప్రకటించింది.

మాజీప్రధాని డా॥ జాన్ చాంగ్ అరెస్టు చేయబడిన 12 మందిలో వున్నారని విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు. అరెస్టుకాకుండా ఆయన తప్పించుకున్నారన్న వార్తలను ధృవపరచే ఆధారాలు ఏమీ లేవు. సియోల్‌లో నేడు బ్యాంకులు తెరచారు కాలేజులు లేకపోయినప్పటికీ, ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరుకావాలని ఉత్తర్వులు చేయబడినవి.

బ్రస్సెల్స్, మే 20: దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని ఖండిస్తూ యిటీవల ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని అన్ని దేశాలు అమలుజరుపాలని అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్య యూనియన్ లు సమాఖ్య నేడు కోరింది. దక్షిణాఫ్రికాపై అన్నిదేశాలు ఆర్థిక ఆంక్షలు విధించాలని ఈ సమాఖ్య కోరింది.

బస్తర్ మాజీరాజు స్వంత ఆస్తులు

తిరిగి అప్పగించకపోతే కోర్టుకు పోతానని భంజ్ దేవ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21: తన స్వంత ఆస్తిపాస్తులను భారత ప్రభుత్వం తనకు తిరిగి అప్పగించని పక్షంలో తాను కోర్టుకు ఎక్కవలసి ఉంటుందని బస్తర్ మాజీ మహారాజు శ్రీ ప్రవీణ్ చంద్ర భంజ్ దేవ్ తెలియజేశారు.

ఈ విషయంలో దేశీయాంగశాఖకు తన అభిమతాన్ని తెలియబరచి ఉన్నానని నిన్నూడా ఆయన చెప్పారు. తన స్వంతి ఆస్తిపాస్తులను గనక తనకు తిరిగి దఖలు పరచెటట్లయితే, బస్తర్ పాలకునిగా తనను తొలగించిన నినాదాన్ని ప్రస్తావించనని శ్రీ భంజ్ దేవ్ విశదంచేశారు. దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రిని తాను కలుసుకున్నప్పుడుఆయనకు ఒక వినతి పత్రాన్ని సమర్పించి ఉన్నట్లు మాజీ మహారాజు, ఆదరాబాదరా ఏర్పాటు చేయబడిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. తనకు తిరిగి సింహాసనం యిస్తానంటే ప్రభుత్వం పరిశీలిస్తుంటే తప్ప, తన స్వంతి ఆస్తిపాస్తులను తనకు తిరిగి అప్పగించవలసినది మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని తాను కోరి ఉన్నానన్నారు.

"లేకపోతే కేసు సుప్రీంకోర్టుకు వెళ్లినాకు మతి స్థిమితం లేనట్లు 1958 లో ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసినందుకు గాను ప్రభుత్వంపై పరువు నష్టపు దావా వేయవలసి వస్తుంది. రాష్ట్రపతి ఉత్తర్వు చెల్లదని గూడా నేను సుప్రీం కోర్టులో వాదించవచ్చు. నేను అక్కడ గెలుస్తాననే అనుకుంటున్నాను" అని దేశీయాంగ మంత్రికి సమర్పించిన లేఖలో తాను పేర్కొని ఉన్నానన్నారు. ఈ లేఖ ప్రతిని ఆయన విలేఖరులకు చూపించారు.

ఈ అంశంపై శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి తనకు ఏ విధమైన హామీని గాని యిచ్చి ఉండలేదనీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కట్జూతో యీ విషయాన్ని చర్చించే వరకు వేచి ఉండవలసిన దిగామాత్రం ఆయన చెప్పి ఉన్నారనీ శ్రీ ప్రవీణ్ చంద్ర తెలిపారు.

జూన్ ఆరంభంలో ప్రధాన మంత్రిని కలుసుకున్నప్పుడు ఆయనతో ఏ విషయము దాచకుండా అన్ని విషయాలు మాట్లాడుతానన్నారు.

ఉత్తర అంగోలాలో భారీఎత్తున పోర్చుగీస్ సేనల సమీకరణ

విప్లవకారులపై గంటన్నర సేపు కాల్పులు: "అనేకమంది మృతి": అరెస్టులు

లిస్బన్, మే 21: అంగోలాలో పోర్చుగీస్ అధికారాన్ని కూలద్రోయటానికి యత్నిస్తున్న విప్లవకారులపై భారీఎత్తున దాడిజరపాలనే ఆలోచనతో ఉత్తర అంగోలాలోని కీలక ప్రాంతాల్లో పోర్చుగీస్ సైన్యాలు సమీకరించబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ సైన్యాలు నిరాఘాటంగా సాగిపోవటంకోసం, గోడ్డుమీద విప్లవకారులు కల్పించిన అవరోధాలను తొలగిస్తున్నారని పోర్చుగీస్ వార్తాసంస్థ "అనీ" లువాండానుంచి ప్రకటించింది.

విప్లవకారులపై కాల్పులు: "అనేకమంది మృతి",

ఉత్తర అంగోలాలోని కెంగో ప్రాంతంలో ఒక పెద్ద విప్లవకారుల సమూహంపై గస్తీ సైనికులు నిన్న దాడిచేసినప్పుడు అనేకమంది విప్లవకారులు మరణించారని లువాండానుంచి యిక్కడికి అందిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

గంటన్నరసేపు యీ కాల్పులు జరిగాయని, చాలామంది విప్లవకారులు అరెస్టయినారనిగూడా యీ వార్తల వల్ల తెలుస్తోంది.

గ్వామ్‌లో ఆసియా, పసిఫిక్ రాజ్యాల మహాసభ

అయూబ్, జాన్సన్‌ల సూచన: కాశ్మీర్‌పై చర్చ: వివరాల వెల్లడికి నిరాకరణ

కరాచీ, మే 21: ఆసియా, పసిఫిక్ ప్రాంత రాజ్యాలు తమ ఆశయ ఆదర్శాలను, సమస్యలను సింహావలోకనంచేసి తమమధ్య సహాయ సహకారాలు పెంపొందించుకోడానికై అధినేతల సమావేశం జరపదగునని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్, పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ అయూబ్ ఖాన్ యిక్కడ చర్చలు ముగించినమీదట సంయుక్తంగాచేసిన ప్రకటనలో సూచించారు.

పశ్చిమ పసిఫిక్‌లోని అమెరికన్ ప్రాంతమైన గ్వామ్‌లో ఇట్టి సభ బహుశా జరుగవచ్చునని శ్రీ జాన్సన్ ఇంతకుముందు సూచించారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థలోను, మధ్య ఆసియారక్షణ వ్యవస్థలోను అమెరికాకు ఆప్తమిత్రదేశంగా పాకిస్తాన్ వుంటూ వున్నప్పటికీ సంయుక్త ప్రకటనలో వీటిగురించి అతిస్వల్పంగా ప్రస్తావించబడింది. ఇటువంటి రక్షణవ్యవస్థల ద్వారా భద్రత పెంపొందించుకొని వివిధరాజ్యాలు పరస్పర సహకరించడంపట్ల జాన్సన్, అయూబ్‌లు హర్షం వ్యక్తపరిచారు.

ఆగ్నేయ ఆసియా, మధ్య ఆసియా రక్షణ వ్యవస్థల మధ్యసహాయ సహకారాలను, ఇతర సంబంధాలను వృద్ధిపరచడం గురించి కూడా ఉభయనాయకులు చర్చించినట్లు సమష్టి ప్రకటనలో కలదు.

ఆసియా, పసిఫిక్ ప్రాంత రాజ్యాల సమావేశం జరపాలనే తలంపు కలగడం జ్ఞప్తిపూర్వకమైనదని మాత్రం పాక్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు కాని అంతకుమించి యేమీ వివరించలేదు.

"పాకిస్తాన్‌కు సంబంధించిన సమస్యలుగురించి, మమ్మలను కలత పెట్టుతున్న సమస్యలు గురించి శ్రీ జాన్సన్‌తో సంభాషించినాను" అని కూడా అయూబ్ వక్కాణించారు.

జాన్సన్, అయూబ్‌ల సంయుక్త ప్రకటనలో యింకా యిలా కలదు.

"పాకిస్తాన్ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చపట్ల అమెరికా శ్రద్ధాసక్తులను, సహాయకాంక్షను శ్రీ జాన్సన్ పునరుద్ఘాటించారు.

"కరాచీలో జరిపిన సంభాషణలవల్ల పాకిస్తాన్‌ను మరింత అర్థం చేసుకొనేందుకు, ప్రాంతీయ సమస్యలపైన ప్రపంచ సమస్యలపైన పాకిస్తాన్ వారు కల అభిప్రాయాలు తెలుసుకొనేందుకు సహాయపడినవని శ్రీ జాన్సన్ అన్నారు.

"పాకిస్తాన్‌లో వసతి సౌకర్యాలు వృద్ధిపరచేందుకు, వైద్యసదుపాయాలు పెంచేందుకు అయూబ్, జాన్సన్‌లు ఆలోచనలు జరిపారు. అమెరికా శాంతిదళ సభ్యులను పాకిస్తాన్‌లో పనిచేసేందుకై పంపడం గురించికూడా పరిశీలనలు జరిపారు.

వైజ్ఞానికశాస్త్రరంగంలో అంతర్జాతీయ సహకారం ప్రతిఖండంలోనికి రాజ్యాలకు అత్యంత ప్రయోజనకరమని అమెరికా విశ్వసిస్తున్నట్లు చర్చల సందర్భంలో శ్రీ జాన్సన్ వివరించారు. వాతావరణం, వార్తామార్గాలు, రోదసీనౌకల గమనమార్గాలు-ఇట్టి పరిశోధనలలో అంతర్జాతీయ సహకారం ఎంతైనా అవశ్యకం."

శ్రీ అయూబ్ ఖాన్ వచ్చే నవంబర్‌లో అమెరికా సందర్శించినప్పుడు టెక్సాస్‌లో శ్రీ జాన్సన్ ఆతిథ్యం పొందగలడని సమష్టి ప్రకటన వెల్లడించింది.

అయూబ్‌చే కాశ్మీర్ సమస్య ప్రస్తావన

కరాచీ, మే 21: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తనతో సంభాషణలు సాగించినప్పుడు కాశ్మీర్ సమస్యను కూడా ప్రస్తావించి, దానిపై చర్చకు కూడా దింపి, తన అభిప్రాయాలను వివరించినారని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ నేడిక్కడ విశదపరిచారు.

జాన్సన్-అయూబ్‌ల చర్చల అనంతరం ఉభయులూ పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరిపారు. ఆ సమయంలో ఆయన పైవిధంగా అన్నారు. సమష్టి ప్రకటన కూడా అప్పుడే విడుదల చెయ్యబడింది.

కాశ్మీర్‌పై జరిగిన చర్చ వివరాన్ని బైటపెట్టే అధికారం తనకు లేదని, అధ్యక్షుడు కెనెడీ గీసినగీట్లు దాటలేనని ఆయన చెప్పారు.

అయూబ్‌కు ఒక లేఖను కెనెడీ తన ద్వారా పంపినారని, అందులో అనేక విషయాలు ప్రస్తావించబడినవని అన్నారు.

కాశ్మీర్ గురించి అయూబ్ చెప్పిందంతా విన్నానని, అది కెనెడీకి అందజేస్తానని, ఏమైనా చెప్పే అధికారం ఆయనకే వున్నదని శ్రీ జాన్సన్ స్పష్టపరిచారు.

సంప్రతింపుల ద్వారా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అయూబ్ ఖాన్ సమ్మతిస్తున్నారు కాని శ్రీనెహ్రూకలసిరావటంలేదనియిక్కడ ఉన్నతాధికార వర్గాలలో విమర్శలు వినవస్తున్నవి.

కాశ్మీర్ రక్షణ సమస్యలుగురించి చర్చించారా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా "మా సైనిక సంపద గురించి ఎల్లప్పుడూ చర్చిస్తాము. నియంతలనుంచి, నిరంకుశత్వంనుంచి రక్షణ విషయంలో మా ప్రభుత్వాలు ఒకరి నొకరు అర్థం చేసుకుని వ్యవహారిస్తవి. ఈ విషయాలను చర్చించాము. తప్పకుండా చర్చించాము" అని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ జాన్సన్ వాక్రుచ్చారు.

ది భారతలక్ష్మి బ్యాంకు లి॥
రిజిస్టర్డు ఆఫీసు : మచిలీపట్నం.
సెంట్రల్ ఆఫీసు : మద్రాసు

నోటీసు

తేది 17-6-1961 నకు సమావేశ పరచబడిన బ్యాంకు వాటాదార్ల సర్వ సభ్య వార్షిక సమావేశ సందర్భములో వాటాదార్లకు పంపిన ది 18-4-1961 గల నోటీసులో ఉదహరించిన ప్రకారముగా బ్యాంకుయొక్క షేరు ట్రాన్సఫర్ పుస్తకములన్నూ, వాటాదార్ల రిజిస్టర్లున్నూ ది 3-6-1961 నుంచి 17-6-1961 వరకు (రెండు రోజులు సహా) మూసియుంచబడును. ఆ వ్యవధిలో షేరు ట్రాన్సఫరులు రిజిస్టరు చేయబడవు.

(డైరక్టర్ల అనుమతిని)
సి. యస్. సీతారాం,
సెక్రెటరీ,
సెంట్రల్ ఆఫీసు, మద్రాసు.
20-5-1961.

టెండరు నోటీసు

రాజంపేట పంచాయతీ బస్ స్టాండు యీ క్రింద కనుబరచిన యెస్టేటు పేరకు కట్టించుటకు 1-6-61 తేదీ సాయంత్రము 4 గంటలవరకు రాజంపేట పంచాయతీ ఆఫీసుయొద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరయిన కంట్రాక్టర్ల సమక్షమున టెండర్లు తెరువబడును. సకాలమునకు రాని టెండర్లు ధరపత్రము లేని టెండర్లు అంగీకరింపబడవు. కండిషనులు యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము: బస్ స్టాండు కట్టించుట.
ఎస్టిమేటు మొత్తము : 20,000.
ధరావత్తు : 1,000.

యస్. తిమ్మారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
19-5-61 రాజంపేట పంచాయతీ.

మెడికల్ కాలేజి, వరంగల్
(ఆంధ్రప్రదేశ్)

ఈ దిగువ విద్యార్థులు గల అభ్యర్థులనుండి మొదటి ఎమ్. బి. బి. ఎస్. కోర్సు ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(i) ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్మీడియట్ పరీక్ష లేక యూనివర్సిటీవారిచేతఅంగీకరింపబడిన అందుకు సమానమైన పరీక్ష ఫిజిక్స్, కెమిస్ట్రీ (అర్గానిక్ & ఇన్ అర్గానిక్) జీవశాస్త్రము ఎలిమెంట్లతో బాటనీ & జూఆలజీ సబ్జెక్టులతో లేక (ii) ఫిజిక్స్, కెమిస్ట్రీ & నేచురల్ సైన్సులు (లైఆలజీ) సబ్జెక్టులతో ఉస్మానియాయూనివర్సిటీ ప్రీ మెడికల్ పరీక్ష లేక అందుకు సమానమైన పరీక్ష (iii) బి. ఎ. లేక బి.ఎస్.సి. డిగ్రీలు గల అభ్యర్థులు పై నుదహరింపబడిన సబ్జెక్టులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ప్యాసై యుండవలెను.

హనుమకొండ పోస్టాఫీసువద్దకు 2 మనియార్డరు ద్వారాగాని, పోస్టలుఆర్డరునుగాని, ప్రిన్సిపాలు, మెడికల్ కాలేజి, వరంగల్, హనుమకొండ పోస్టునకు పంపి దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులను పొందవచ్చును. ప్రవేశమునకు దరఖాస్తులు పంపు ఆఖరు తేదీ 20-6-1961.

ప్రిన్సిపాలు,
మెడికల్ కాలేజి, వరంగల్.

డిపాజిట్లమీద వడ్డీరేట్లు
....హెచ్చింపబడినది....

3% సేవింగ్సు బ్యాంకు అకౌంటు
యందలి మీ డిపాజిట్లకు సాలునకు 3% వంతున, ప్రతిఅర్ధసంవత్సరము చెల్లింపబడును.

వివిధ కాలపరిమితి గల ఫిక్సెడ్ డిపాజిట్ల మీద ఆకర్షణీయమైన రేట్లలో వడ్డీ యివ్వబడును.

5¼% : వంతున 60 నెలలకు, అంతకు పైబడిన కాలమునకు

వివరము లకు:
మా 141 బ్రాంచీలలో వేనిలోనైనా సంప్రతించండి.

సిండికేట్ బ్యాంకు
ది కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీస్ : ముకుంద్ నివాస్, ఉడిపి.

దక్షిణ రైల్వే

డిపార్టుమెంటువారిచే నిర్వహించబడు వంటశాలలకు 150 టన్నుల పచ్చి బియ్యం సప్లయి చేయుటకు దక్షిణరైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు వారిచే సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుఫారములు జారీచేయుటకు ఆఖరు తేది: 1-6-61 సా॥ 3 గంటలు

చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి ధరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 6-6-61 సా॥ 3 గంటలు.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 9-6-61 సా॥ 3 గంటలు.

టెండరుకు ఒకటికి రు. 2/- వంతున, చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే, మద్రాసు-3, వారికి స్వయముగాగాని లేక మనియార్డరుద్వారా గాని చెల్లించి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-3, వారి ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు మార్చుకొన వీలులేదు.

ఇతర వివరములు టెండరు ఫారములలో చూడవచ్చును.

మద్రాసు-3.
17-5-61 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

గూడూరు కాళిదాస కళానికేతనం
లలిత సంగీత పోటీలు

గూడూరు, మే 15: శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణమండప ప్రాంగణంలో కాళిదాస కళానికేతనం ఆధ్వర్యాన లలిత సంగీత పోటీలు మూడు రోజులు జరిగాయి.

తొలిరోజున శ్రీ పెల్లేటి వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. గుంటూరు, కృష్ణా, హైదరాబాదు వగైరాలనుండి కళాకారులు పాల్గొన్నారు. రెండవ దినం సినీ నటులు శ్రీ సి. యస్. ఆర్. అంజనేయులు ఆధ్వర్యం వహించారు. కెప్టన్ శ్రీ సుంకర రామచంద్రరావు, విద్వాన్ కొండమావార్యులు, శ్రీ టి. పద్మనాభరావు ఉపన్యసించారు. చివరి రోజు కార్యక్రమం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన క్రింద జరిగింది. సినీ సంగీత దర్శకులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు, రూపశిల్పి శ్రీ వి. కుమార్, సంస్కృతి విద్వాన్ శ్రీ జయచంద్ర శాస్త్రిగార్లను కాళిదాస కళాసమితి వారు దుశ్శాలువలతో సన్మానించారు. పోటీలలో నెగ్గిన శ్రీ కృష్ణమోహన (గుంటూరు)కు ప్రథమ బహుమతి గోలింగుస్టీల్టు, కప్పు ఇచ్చారు. ద్వితీయ బహుమతి శ్రీమతి సావిత్రికి కప్పు ఒహూకరించారు. అధ్యక్షులు శ్రీ కోటారెడ్డి మాట్లాడుతూ సరంలోని అన్ని సమ్మేళనములు ఒకటిగా కార్యక్రమాలు వార్షికోత్సవం జరుపుకోవడం ముదావహమన్నారు. (స్వ.వి)

రోడ్డు రవాణాసంస్థ అంచనాల పరిశీలన
(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, 21: ఆంధ్రప్రదేశ్ శాసనసభ తాలూకు అంచనాల సంఘం వారు మే 31, జూన్ 1, 2 తేదీలలో రోడ్డురవాణాసంస్థ బడ్జెటు అంచనాలను పరిశీలిస్తారు. మే 29, 30 తేదీలలో అమలు నివేదికలను, తయారైనంతవరకు సైజాంచక్కార ఫాక్టరీగూర్చిన నివేదికను అంచనాల సంఘం చర్చిస్తారు.

ది కనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు :
"ముకుంద్ నివాస్", ఉడిపి. (SK)

టెండరు నోటీసు

ఆదోని (ఆంధ్రప్రదేశ్) యందు బ్యాంకుయొక్క బ్రాంచి ఆఫీసు బిల్డింగు కట్టుటకు సీలు వేయబడిన టెండర్లు దిగువ సంతకము చేసినవారిచే, ముకుంద నివాస్, ఉడిపి, వద్ద వారి ఆఫీసులో 15-6-61 తేదీ సా॥ 3 గంటల వరకు తీసుకొనబడును. సీలు వేయబడిన కవర్లమీద "ఆదోనియందు బ్రాంచి ఆఫీసు బిల్డింగు కొరకు టెండరు" అని వ్రాయవలయును.

కాంట్రాక్టు షరతులు, బ్లూప్రింటు, పరిమాణముల షెడ్యూల్సులో సహా జనరల్ స్పెసిఫికేషన్ కాపీ ఆదోని బ్రాంచి మేనేజరుగారి ఆఫీసు పనిచేయు దినములలో, ఆఫీసు వేళల్లో 31-5-61 తేదీవరకు సెట్టు 1-టికి రు 10 చెల్లించి పొందవచ్చును.

ముకుంద్ నివాస్, ఉడిపి, 16-5-61 | (సం) టి. ఏ. పాయ్ జనరల్ మేనేజరు.

క్రీడారంగం

మాన్యువల్ ఆరన్‌కు రెండు విజయాలు

అష్కాబాద్ చెస్ పోటీలలో

అష్కాబాద్, మే 20: ఇక్కడ అంతర్జాతీయ చతురంగ పోటీలలో భారతీయుడు ఆటగాడు మాన్యువల్ ఆరన్‌కు రెండు విజయాలు సిద్ధించినవి.

శ్రీ ఆరన్ మూడవరౌండ్‌లో శ్రీ అనటోలే క్రీడియకోవ్‌ను ఓడించి వేశారు.

నాల్గవరౌండ్‌లో భారత ఛాంపియన్, టర్కుమెనిస్తాన్ మాజీ ఛాంపియన్, శ్రీ నార్మనెడోవ్‌పై విజయం సాధించారు.

మొదటి రెండు రౌండ్‌లలోను ఆరన్ ఓడియారు.

ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ సంఘం

కొత్తకార్యవర్గం ఎన్నిక

తణుకు, మే 20: పూర్వంధరాష్ట్ర బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు ఆంధ్ర-హైదరాబాదులు కలసివున్న ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులుగా కూడా ఎన్నికైనారు.

ఆంధ్ర-హైదరాబాద్ వర్తాల కార్యవర్గ సమావేశంలో 1961-62 సంవత్సరానికి ప్రదేశ్ సంఘానికి క్రింది కార్యకర్తలు ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ ఎస్. మృత్యుంజయరావు.

ఉపాధ్యక్షులు. శ్రీ హామీద్ పాషా, శ్రీ జి. వి. నరసింహారావు.

గౌరవ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి-శ్రీ బి. ఎమ్. సంతోష్ కుమార్.

సంయుక్త కార్యదర్శులు: శ్రీ శామ్‌లక్, శ్రీ పి. వేణుగోపాల్.

కార్యవర్గ సభ్యులు : శ్రీయుతులు జె. డి. జేక్స్, అహమ్మద్ హుస్సేన్, వి. ఎస్. ఎన్. మూర్తి, ఎ. దత్తాత్రేయులు, వి. అప్పలరాజు, శ్రీమతి పాషా.

ప్రదేశ్ బాస్కెట్ బాల్ సంఘం జనరల్ కౌన్సిల్‌కు ఆంధ్ర విభాగం నుంచి క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఆర్. ఎస్. శర్మ, ఎమ్. రామబ్రహ్మం, టి. సాంబశివరావు, వి. రాములు, డి. ఆర్. సత్యనారాయణ, ఎస్. కె. సింగ్, వి. వెంకటేశ్వర్రావు, టి. మదన్, జి. రాధాకృష్ణమూర్తి.

భారతీయ హాకీ జట్టు పయనం
న్యూజిలెండుకు

కలకత్తా, మే 20: శ్రీఉద్దండసింగ్ నాయకత్వానకల ఇండియన్ వాండరర్స్ హాకీ టీమ్ గత రాత్రి యిక్కడనుంచి విమానంలో సింగపూర్ మీదుగా న్యూజిలెండ్‌కు పయనమై వెళ్లింది.

భారతీయ జట్టులో 16 మంది ఆటగాళ్లు కలరు.

న్యూజిలెండులో మూడు టెస్ట్ మ్యాచీలు, పెక్కు మామూలు పోటీలు ఏర్పాటైనవి.

బెంగుళూరు పోటీల వాయిదా

బెంగుళూరు, మే 19: ఈ మాసాంతంలో యిక్కడి జరగవలసిన ఆంధ్రప్రదేశ్-మైసూరు - మద్రాసు కేరళ - సింహళం ఎథ్లెటిక్ పోటీలు సెప్టెంబరుకు వాయిదా పడినవి.

కనుమూరు చెడ్డుగుడు పోటీలు
రాజగోపాల్ ప్రారంభోత్సవం

కనుమూరు, మే 18: గుడివాడ తాలూకా, కనుమూరు గ్రామములో మే 11 నుంచి, వెంకటేశ్వరరావు, శోభనాచంద్ల స్మారకోత్సవ చెడుగుడు పోటీలు జరిగినవి. శ్రీ దండమూడి రాజగోపాలరావు పోటీలకు ప్రారంభోత్సవము జరిపారు. శ్రీ జి. వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ జరిపినతరువాతి, మృతజీవుల చిత్రపటములను డాక్టరు శ్రీ కె. రంగారావుగారు ఆవిష్కరించారు.

15 వ తేదీ సాయంకాలం శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ (జిల్లా పరిషత్తు అధ్యక్షులు)కు గ్రామప్రజలు ఘనమైన స్వాగతమునిచ్చి "కృష్ణారావు సెడియం"కు గొనివచ్చిరి. సభకు శ్రీ కె. రంగారావు అధ్యక్షతన వహించిరి. శ్రీ వేముల కూర్మయ్యగారు ప్రారంభోపన్యాసము చేస్తూ, కనుమూరు సర్పంచు వంటి ప్రముఖ చెడుగుడు ఆటగానికి సన్మానము జరుగుట తనకెంతో ఆనందదాయకమైన విషయమన్నారు. శ్రీ వై. వెంకటేశ్వరరావు కృతజ్ఞతలిస్తూ, గ్రామీణులు రాజకీయములతో కాలము వెళ్ళబుచ్చక, "సాంఘిక సేవ" చేయుట, కలవాటు పడవలెనన్నారు.

శ్రీ సత్యంకు ఆహ్వానసంఘమువారు సన్మానపత్రమును సమర్పించి రజత పాత్రిను, పట్టువస్త్రములను సమర్పించిరి. తనకు జరిగిన సన్మానమునకు శ్రీ సత్యం కృతజ్ఞత తెలియజేసి, తన అమెరికా పర్యటనాను భవాలను వివరించారు. శ్రీ యం. వి. కృష్ణారావు శ్రీ కొడాలి కోటీశ్వరరావు సత్యంగారి ప్రతిభావిశేషాలను వివరించారు.

అంతకుముందు శ్రీ కనగాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వమునకు క్రీడా కారులమధ్య సాన్నిహిత్యము పెంపొందింప చేయవలన్నారు. పోటీలలో ఈ దిగువ గెలుపొందినవారికి అయన "ట్రాఫీలను" బహూకరించారు.

నీనియర్సు : విన్నర్సు : కనుమూరు. రన్నర్సు : భట్ల పెనుమర్రు.

జూనియర్సు : విన్నర్సు : మానికొండ. రన్నర్సు : అగినిపల్లు.

సభానంతరము కృష్ణాఆర్టు థియేటర్స్ వారు "ఆదిది" అను నాటిక ప్రదర్శించిన పిదప "జనగణమణతో" సభ ముగిసింది.

మత తత్వాలకు బాధ్యత కాంగ్రెస్‌దే

బెంగాల్ హిందూమహాసభ అధ్యక్షుని ఆరోపణ

కలకత్తా, మే 19: భారతదేశంలో మతతత్వంఇంకా ఉందంటే ఈతత్వాన్ని పదిలపరంగా ఉంచింది కాంగ్రెస్సేనని బెంగాల్ రాష్ట్ర హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యానంద బెనర్జీ నేడు అన్నారు.

జబల్‌పూర్ సంఘటన విషయంలో గందరగోళంచేసి ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మత కలహాలను గురించి ప్రభుత్వమూ ప్రధానీ మౌనం వహించటంమహాన్మదీయులను శాంతింపచేయాలనే కాంగ్రెస్ విధానాన్ని ఋజువు చేస్తున్నదని శ్రీ బెనర్జీ నేడొక పత్రికా ప్రకటన చేశారు.

పరపాలక సంఘాల ఆరోగ్య సిబ్బంది
సెలవులు, అలవెన్సు గురించి రాష్ట్ర సంఘం అభ్యర్థన

ఏలూరు, మే 15: విశాఖపట్టణం, కాకినాడ, గుంటూరు, బాపట్ల మునిసిపల్ అధికారులు శానిటరీ పేస్త్రీలకు ఇస్తున్న రెండు రూపాయల స్పెషల్ అలవెన్సును ఇవ్వవలందుకు రాష్ట్రమునిసిపల్ శానిటరీ పేస్త్రీలసంఘం కార్యవర్గం తన నిరసన తెలియజేస్తూ తీర్మానించింది. ప్రజారోగ్యశాఖకు 80 రోజుల క్యాజుయల్ సెలవు ఇవ్వాలన్న ప్రభుత్వం ఉత్తరువు కొన్ని పురపాలక సంఘాలు అమలు జరపక పోవడాన్ని మరొక తీర్మానం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రభుత్వ ఉత్తరువులను పురపాలక సంఘాలు ఇష్టం వచ్చినట్టు అనులు జరుపుతూ వున్నందున 250 మందికి మించిన కార్మికులువున్న పురపాలక సంఘాలలో ఒక లేబరు వెల్ఫేర్ ఆఫీసరును నియమించాలనికూడా కోరారు.

ఈసమావేశానికి శ్రీసంబంగినాయుడు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కర్రి అప్పారావు సంఘ కార్యకలాపాలను సమీక్షించారు.

అమెరికా నీగ్రో జాతి ముస్లింలు
ద్వేష స్వభావులని అభివర్ణన

వాషింగ్టన్, మే 20 : అమెరికాలో 'నల్లముస్లింలు' అనబడే ఒక నీగ్రోజాతివారు చాలా ఆక్రమణ, విద్వేషభావులని అమెరికా (కాంగ్రెసు) పార్లమెంటు ఉపసంఘంలో ఇచ్చినవాఖ్యాలలోను నేడు ప్రకటించారు.

అమెరికా జైళ్లశాఖాధినేత (డైరెక్టర్) శ్రీ జేమ్స్ బెనెట్ కాంగ్రెసు ఉపసంఘంముందు ఇలా చెప్పినట్లు ప్రకటనవల్ల తెలుస్తున్నది.

"జైళ్లలోని 800 మంది నల్లముస్లింలు నాలో చిప్పకు కల్పిస్తున్నారు. ఇంతటి జాతీపేషం, విద్వేషం కలవారిని నేనిది వరకు చూడలేదు."

కావలికి మున్సిపాలిటీ

ప్రభుత్వ ఉత్తర్వు
(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 : జూన్ 1వ తేదీనుండి కావలి పంచాయతీని మునిసిపాలిటీగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ఆజ్ఞలిచ్చారు. దీనికి 20 మంది సభ్యులుంటారు.

కావలి పంచాయతీ, పర్వేయపాలెం, మావిసేనిపాలెం, బెడదన్నెపాలెం, కోనేటి పాలెం, అల్లిగుంట పాలెం, యుడ్డెవారిపాలెం, తాళేటిపాలెం, ఆముదాలదిన్నె, కోదిదిన్నె, దూదేకులవారి పాలెం, కొత్తగుంట, కట్టగ్రామాలు, పంటకోటవనుండి చినదిన్నె వరకు, దక్షిణంవైపు ఏనాది గృహాలు, కాపుల మాన్యాలు ఉత్తరంవైపు కావలి రెండవ భాగములోని తిమ్మలపెంట రోడ్డు (కావలి ఒకటవ భాగము తాలూకా 69.34 యకరాల రిజర్వు అడవిమినహా) కావలి (రెండవ భాగము) గ్రామం తాలూకు 2714.37 యకరాల రిజర్వు అడవి కొత్తగా ఏర్పడే ఈ మునిసిపాలిటీ క్రింద వుంటాయి.

రాజమండ్రి పురపాలక వ్యవహారాలు

తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు తీర్మానం

రాజమండ్రి, మే 15 : తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గసమావేశం శ్రీ ఇన్నమూరి వెంకటయ్యశ్రేష్ఠి భవనంలో, శ్రీ మారిన విద్యాసాగర్ పాపాజీరావు అధ్యక్షతన జరిగింది. క్రియతులు ఎస్. పి. వి. రెడ్డి (రావులపాలెం), మేకా ఉమామహేశ్వరరావు (అంగర), చేరి ముత్యాలు రెడ్డి, గొల్ల పదాశివరావు(రాజమండ్రి) బాదంపూడి వెంకటశాస్త్రి(మురమండ), వడ్డాది ప్రభాకరరావు (కాకినాడ), ఎర్రా మల్లన్న ప్రభృతులు చర్చల్లో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ పోలాటి అప్పారావు నివేదిక సమర్పించారు.

గుల్లాతీసిమిషన్ నివేదిక వచ్చేవరకూ శ్రీశైలం-పాచంపాడు ప్రాజెక్టులను ఆపకుండా పని ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించాలనీ కోరుతూ తీర్మానించారు. ఎగువసీలేరు ప్రాజెక్టు నిర్మాణం జరిగించే ఇంజనీర్లు మీదా పనివారిమీదా బిరిస్సా ప్రభుత్వం 144 సెక్షన్ విధించినందుకు శోచనీయమనీ, ఇటే చిల్లర సంఘర్షణలకు తావివ్వకుండా కేంద్రప్రభుత్వం చర్య తీసుకోవాలనీ కోరారు. గోదావరి నేమనువద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం త్వరలో అమలు పరిచి పురప్రజలు ఒకప్రక్కనుంచి ఒక ప్రక్కకు కాలయాపనలేకుండా నడిచేందుకు సౌకర్యం శీఘ్రంగా కలుగజేయాలని కోరారు.

రాజమండ్రిలో నాట్యమందిరం

రాజమండ్రి, మే 15 : రాజమండ్రి పురపాలకసంఘం సమావేశాలు రెండు, అధ్యక్షులు శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షతన జరిగాయి. అధికార పక్షసభ్యులు బహు స్వల్పంగా హాజరయ్యారు.

ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన తీర్మానాలు (1) సుబ్రహ్మణ్యమైదానం అని పిలువబడే 'పోలీసు పెరేడుమైదానం'లో కొంతభాగంలో పబ్లికు థియేటరు కట్టుటకు పురపాలకసంఘానికి దఖలు చేయమనీ (2) రెండుచోట్ల మురుగుకాల్వల ప్రక్కగోడలు పునర్నిర్మాణము చేయాలన్నవి అమోదించారు. (స్వ. వి.)

రాజమండ్రి నగరానికి ప్రక్కనే గోదావరి నిత్యమూ ప్రవహిస్తూవున్నా, పట్టణంలో నీటిఎద్దడి కలుగటం శోచనీయమనీ, మంచినీటిసరఫరా అభివృద్ధి పథకం రాష్ట్రప్రభుత్వంవారు కల్గించుకొని వెంటనే నిర్మాణం చేయించాలనీ అభ్యర్థించారు.

మున్సిపల్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూవున్న రాజమండ్రి పురపాలకార్యక్షునిపై ఆరోపణలు విచారించి వెంటనే ప్రభుత్వంవారు తగుచర్య తీసుకోవాలన్నారు.

తూర్పు గోదావరిజిల్లా యువజన మహాసభలు జూన్ నెలాఖరులోగా జరుపుటకూ శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, బక్షీ గులాం మహమ్మద్, ఎస్. కె. పాటిల్, బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజుగార్లను ఆహ్వానించుటకూ తీర్మానించారు. (స్వ. వి.)

ఫిలిం ప్రదర్శకుల సమావేశం
(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21: విశాఖపట్నం, శ్రీకాకుళము, గంజాం, కోరాపుట్ జిల్లాలలోని ఫిలిం ప్రదర్శకుల ప్రథమ సమావేశము జూన్ 23 వ తేదీన విశాఖపట్నంలో జరుగుతుంది. ఇందు నిమిత్తం ఆహ్వాన సంఘమునుకూడా ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, మే 21: బక్రీదు (26 వ తేదీ) రోజున హైదరాబాద్ కార్పొరేషన్ అధికార ప్రాంతములో కసాయిశాలలు, మాంసము దుకాణాలను మూసివేస్తారు.

వారం రోజులలో కాంగోకు రాజేశ్వర్ దయాళ్ రాక

సమితి ప్రత్యేక ప్రతినిధి పదవిని తాత్కాలికంగా వహించినఅబ్బాస్‌ప్రయాణం

లియోపాల్డ్‌విల్లి, మే 20: కాంగోలో సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా వుండిన శ్రీ రాజేశ్వర దయాళ్ మార్పులో న్యూయార్కు వెళ్ళి వస్తటనుంచీ తాత్కాలికంగా ఆ పదవిని వహించివున్న నూడాన్ దేశీయుడు శ్రీ మెక్కీ అబ్బాస్ ఇవ్వాళ ఇక్కడినుంచి అడ్డిస్ అబాబా వెళ్ళిపోయారు.

ఈయన ప్రయాణంసంగతి ఎవరికీ ముందు తెలియదు. అంతరాహస్యంగా ఎందుకువుంచారని అడిగితే, అట్లా ఆయనకోరినట్లు సమితిప్రతినిధి ఒకరు అన్నారు.

శ్రీ రాజేశ్వందయాళ్ మళ్ళీ రాబోతున్నారని వారంరోజులనుంచీ వదంతిగా వుంది. వచ్చేవారం ఆ ఖరు లో ఆయన రావచ్చునని అనుకొంటున్నారు.

సమితి కార్యదర్శికి సైనికసలహాదారయిన బ్రిగేడియర్ రిఖ్యే న్యూయార్కునుంచి ఇవ్వాళ బయలుదేరి ఆదివారంరాత్రి ఇక్కడికి చేరుకొంటున్నారు. కాంగో జాతీయసైన్యాన్ని పునర్వ్యవస్థీకరించే విషయమై సమితీ, కాంగో అధికారులూ కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అమలుజరిగేసందర్భంలో ఆయన వస్తున్నట్లు తెలిసింది.

ఇది ఇట్లావుండగా, కాంగోసేనలు కోవ్లీ హాట్ విల్లీ విమానాశ్రయాన్ని సమితిబలగాలు వినియోగించటానికి వీలు లేకుండా బందుచేశాయని తెలిసింది.

పోతే బలుబా నాయకుడు జాసన్ సెంజ్యే ఆధిపత్యాన గల ఉత్తరకటంగా ఫెడరల్ రిపబ్లిక్కులో వుండాలని కొకిల్ హాట్ విల్లి సమావేశం సమ్మతించనే సమ్మతించింది.

ఫెడరల్ రిపబ్లిక్‌లో కేంద్ర ప్రభుత్వము బలిష్టంగా వుండాలని అందరూ అంగీకరించారు. ఆయా రాష్ట్రాలకు స్థానిక వ్యవహారాలమీద మాత్రమే అజ్మాయిషీ వుంటుంది. గనులతివ్వకం హక్కులను మంజూరుచేసే అధికారం కూడా వాటికి వుంటుంది.

నాటకగోష్ఠి నివేదిక ప్రచురణ
(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన నాటకగోష్ఠి నివేదికను ప్రచురించాలని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ కార్యనిర్వాహణమండలి నిశ్చయించారు.

ఇటీవల ఇక్కడి జరిగిన సమావేశమునకు శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు అధ్యక్షతన వహించారు.

గ్వాలియర్‌లోని మధ్యప్రదేశ్ కళా పరిషత్ కోరికపై వచ్చే నవంబరులో కాళిదాసు జయంతి సందర్భమున సంస్కృతిలో కాళిదాసు నాటకమును ప్రదర్శించుటకు నాటకబృందమును పంపదలచారు.

అకాడెమీ గౌరవ కార్యదర్శి శ్రీ పి. సూర్యచంద్రరావును డా॥ సి. సన్యాసిరాజు మరణంవల్ల ఏర్పడిన ఖాళీలో అకాడెమీ తరఫున సాహిత్యఅకాడెమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నుకున్నారు.

రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ ముద్దేటి సత్యనారాయణ, కర్నూలు వాస్తవ్యులు శ్రీ పెద్ది వెంకట చలమయ్యకు వారు నాటక, సంగీతములకు చేసిన కృషికిగాను సెలకు రు 25 ల చొప్పున అలవెన్సు ఇవ్వాలనికూడా మండలి నిర్ణయించారు.

ఆరోజునే అకాడెమీ సాధారణ సభ్యులు సమావేశమై 1961-62 బడ్జటును, నియమావళికి చేయదలచిన సవరణలను ఆమోదించారు.

ఆంధ్రనాటకరంగము కీర్తి ప్రతిష్ఠలను నిలబెట్టే నాటకాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని కార్యవర్గము చేసిన నిర్ణయాన్ని ధృవపర్చారు.

వృద్ధాప్య పింఛనుల సంఖ్య మొత్తమును పెంచుటకు సంబంధించి అధ్యక్షుడుచేసిన సూచనలను ఆమోదించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥1-30; సా॥ 6; రా॥ 9]

మంగళవారం, మే 23

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8.30 మహమ్మద్ వజీర్ : తుమ్రీ, దాద్రా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 వి. ఎ. మహాకవి: సితార్ 1-15 ఉషాబిందు : గీత్, భజన్ 1-30 వాద్య గోష్ఠి: నిలయవిద్వాంసులు 2 అలీ అక్బరీ ఖాన్ : సరోద్ 2-10 ఉ. వా. 2-20 హైదరాబాద్ బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడ శ్రోతలకు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 ప్రసంగము 8 శ్రోతలు కోరినపాటలు 8-30 వి. ఎ. మహాకవి: సితార్ 8-45 మహమ్మద్ వజీర్ : తుమ్రీ, దాద్రా 9 15 ఉ. వా. 9-30 మహమ్మద్ వజీర్ : 10 వి. ఎ. మహాకవి: సితార్ 10-15 మహమ్మద్ వజీర్ : 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)
(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.
(42.02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2.00 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయోలిన్,
(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 టి. ఎస్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం, 8-00 ఎ వలె, 9-15 (విజయవాడనుండి రిలే), 9-30 (విజయవాడనుండిరిలే), 0-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7-15 గోపాళ్ళ రామమూర్తి శాస్త్రి 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వార్తలు.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-00 చేరంటం 1-30 అంబలపురుషు పోదరులు: నాదస్వరం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6.15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనంది



డా॥ కొత్తపల్లి వీరభద్రం [illegible] తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము' అనుదానిని డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి అంకితం ఇస్తున్నప్పటి చిత్రం.

నిర్మానుష్యమైన వీధులతో సిల్చార్‌లో ప్రశాంతస్థితి

పరిస్థితులు స్వయంగా చూచేందుకు అస్సాం ముఖ్యమంత్రి ఆగమనం

షిల్లాంగ్, మే 20: గత రాత్రి ఆస్పత్రిలో మరణించినవారితోసహా సిల్చార్‌లో జరిగిన పోలీసు కాల్పులలో మొత్తం 9 మంది మరణించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ పర్యటన సందర్భంగా గౌహాతిలో వున్న అస్సాం ముఖ్య మంత్రి నేరుగా సిల్చార్ జిల్లాకు వెళ్ళవచ్చు: నేడు సిల్చార్ బజార్లు నిర్మానుష్యంగా వున్నవి. పోలీసుల కాల్పులపట్ల నిరసనగా చాలా భవనాలపై నల్ల జెండాలు ఎగురవేశారు.

పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు ముఖ్య మంత్రి శ్రీ చాలిహా, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మోయినుల్ హక్ నేటి మధ్యాహ్నం సిల్చార్‌కు వచ్చారు.

నేడు కరీంగంజ్ పూర్తిగా హర్తాళ్ జరిపింది. ఆడవాళ్లు, మగవాళ్లు సంతాప సూచకంగా నల్లటి 'బాడ్జీ'లను ధరించారు. సిల్చార్-కడకల్ జంక్షన్ల మధ్య రైళ్ళు రాకపోకలను రద్దుచేస్తూ నేడు డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు కాల్పులవల్ల మరణించిన వారి దేహాలు ఆస్పత్రినుండి శ్మశాన వాటికకు తీసుకుపోయేందుకు అధికారులు అనుమతించారు.

గతరాత్రి ఒకగంటసేపు కర్ఫ్యూ ఉల్లంఘించినప్పుడు అరెస్టయిన చాలా మంది బాల బాలికలను విడిచిపెట్టారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కచార్ పరిస్థితి పూర్తిగా అందనాపేసి, యిప్పటికైనా అస్సాం ప్రభుత్వం తన విధానాలను మార్చుకుని, సత్యాగ్రహుల న్యాయమైన కోర్కెలు తీర్చవలసిందిగా వారన్నారు. అని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిదిబ్ చౌదరి ప్రకటన ద్వారా ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

నిన్న జరిపిన కాల్పులను ఖండిస్తూ (ముఖ్యంగా శ్రీ నెహ్రూ అస్సాంలో పర్యటిస్తున్నప్పుడు) శ్రీమతి లీలారాయ్ (పి. యస్. పి. అధ్యక్షురాలు) శ్రీ యస్. సి. ఘటర్జీ (స్వతంత్రపార్టీ నాయకుడు) ప్రకటించారు.

భారత జాతీయభాష, హిందీ వివిధ ప్రాంతీయభాషా వర్గాలవారి మధ్య స్నేహాన్ని పెంపొందించి, దేశైక్యతను పటిష్టంచేయగలదని కేంద్ర రైల్వేలశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఆశాభావాన్ని వెల్లడించారు.

వాతావరణం

మద్రాసు, మే 21: అరేబియా దీవులలోను, దక్షిణ కేరళలో విస్తృతముగాను, స్థానికముగా భోరుగాను వర్షములు కురిసినట్లు వాతావరణ పరిశీలన కార్యాలయంవారు ఇవాళ మధ్యాహ్నం జారీ చేసిన ప్రత్యేక ప్రకటన ద్వారా తెలుపుతోంది. పుసులూరులో 12 సెంటీ మీటర్లు, త్రివేండ్రంలో 11 సెంటీ మీటర్ల వాన పడింది.

వచ్చే 48 గంటల్లో వాన ఉత్తర కేరళకు, కోస్తా మైసూరుకు వ్యాపించవచ్చును.

ఇవాళ ఉదయం 8-30 లకు సమాప్తమైన గత 24 గంటల్లో రాష్ట్రంలో కొన్ని చోట్ల చినుకులు పడ్డాయి. కర్నూలు, మద్రాసు (నుంగంబాకం)లో 2 సెంటీమీటర్ల వాన కురిసింది. ఆంధ్రప్రదేశ్‌లో అనేకచోట్ల ఉష్ణం అధికముగా వుంది. అత్యధిక ఉష్ణం 44 డిగ్రీలు నమోదు అయింది. 20 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మీనంబాకంమీదుగ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలి వీచింది. సా. 4-12 లకు వేగం గంటలో గంటకు 64 కిలోమీటర్ల వేగముతో గాలిదుమారం లేగింది.

రేపు సాయంత్రంలోగా మద్రాసులో సాయంత్రం వేళ జల్లులు పడవచ్చును.

నేడు: ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో స్వల్పముగా చినుకులు పడవచ్చు.

ఇవాళ మద్రాసులో గరిష్ఠ ఉష్ణోగ్రత 37.2, కనిష్ఠ ఉష్ణోగ్రత 20.2 డిగ్రీలు వుంది.

రాష్ట్ర రాజకీయ మహాసభలు

భువనగిరిలో ఏర్పాట్లు ముఖ్యమంత్రి తనిఖీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు కాంగ్రెసు రాజకీయ మహాసభలకు భువనగిరిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి నిన్న రాత్రి తిరిగివచ్చారు.

ముఖ్యమంత్రి తాము భువనగిరిలో కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడినట్లు, రాజకీయ మహాసభలను జయప్రదము చేయవలసిందిగా వారికి తాము విజ్ఞప్తి చేసినట్లు శ్రీ రాజు తెలియజేశారు.

"పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ పంచాయతీ సమితుల అధ్యక్షులు మొదలుగా గల దాదాపు అయిదు వందలమంది ప్రతినిధులు హాజరు అవుతారని, 20 వ తేదీన మహాసభకు లక్షమందికి పైగా జనము రావచ్చని భావిస్తున్నట్లు" శ్రీ రాజు చెప్పారు.

రాజకీయ మహాసభలతోపాటు ప్రదర్శనమును ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని అహ్వానసంఘం నిర్ణయించినట్లు కూడా శ్రీ రాజు తెలియజేశారు.

జిల్లా పరిషత్, పంచాయతీసమితులలోని కాంగ్రెసుపార్టీ నాయకులు జూన్ 8 వ తేదీ మధ్యాహ్నం 8 గంటలకు గాంధీభవనములో సమావేశమై రాజకీయ మహాసభలతోపాటు భువనగిరిలో ప్రదేశ్ పంచాయతీ మహాసభను జరుపుటగూర్చి చర్చిస్తారు.

ట్రాక్టర్లు సప్లైచేస్తే ఖైదీల విడుదల

కాస్ట్రో ప్రతిపాదనకు అమెరికన్ల ఆమోదం

డెట్రాయిట్, మే 20: అమెరికా కనక ట్రాక్టర్లు బుల్ డోజర్లు ఇచ్చేటట్లయితే, గతిమాసం క్యూబాపై దండయాత్ర సందర్భంలో తమకు ఖైదీలుగా పట్టుబడినవారిని విడిచిపెడతామని క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో పెట్టిన బేరానికి అమెరికన్లు ఆమోదించినట్లే.

ఆ ట్రాక్టర్లు, బుల్ డోజర్లు కొనేందుకు అవసరమైన సొమ్ము పోగు చేయటానికి తాము నిర్ణయించినట్లు శ్రీమతి ఎలియనార్ రూజ్వెల్టు, డాక్టర్ మిల్టన్ ఐసెన్‌హోవరు, (మాజీ అధ్యక్షుడు సోదరుడు) ఆటోమొబైల్ యూనియన్ నాయకుడు వాల్టర్ రూథర్ ఇవాళ ప్రకటించారు.

శ్రీ కాస్ట్రో చేసిన ప్రతిపాదనను అమెరికా అత్యంత సానుభూతితో పరిశీలిస్తుందనీ, కేవలం మానవ కారుణ్య దృష్టితోనే ఈ విషయంలో వ్యవహరిస్తుందనీ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

యూరేనియం ఏకీకరణ

డీగాల్-అడెనోవర్ చర్చలు

బాన్, మే 21: ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డీగాల్, పశ్చిమజర్మనీ ప్రధాని కోన్రాడ్ అడెనోవర్ నిన్న నిక్కడ సమావేశమై రెండు దేశాలకు సంబంధించిన వివిధ విషయాలగురించి చర్చించారు.

యూరేనియం ఏకీకరణ విషయంలో తాము చాలా ముందుకు వెళ్ళగలిగినట్లు అనంతరం వారిద్దరూ ప్రకటనలు చేశారు.

సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ బోర్డు ఎన్నిక

కాంగ్రెసు సభ్యులకు క్రమశిక్షణచర్య నోటీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: కంటోన్‌మెంట్ బోర్డు ఉపాధ్యక్షునికి ఎన్నికలో ఆదేశాన్ని పుల్లంఘించినందుకు ఎందుకు క్రమశిక్షణ తీసుకొనరాదో తెలుపగోరుతూ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు, శ్రీ వి. రామచందర్, శ్రీ కె. మల్లయ్యలకు నోటీసిచ్చారు.

బాన్సేపల్లి మండలి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ శివనారాయణ్ కూడ ఇల్లాంటి నోటీసు జారీ చేశారు.

శ్రీ డి. హీరాలాల్‌ను ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొన వలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘం ఆదేశించింది. ఈ ఆదేశానికి భిన్నంగా శ్రీ వి. రామచందర్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

వచ్చే ఎన్నికలలో రిపబ్లికన్ల పోటీ

హైదరాబాదు, మే 19: వచ్చే సాధారణ ఎన్నికలలో భారత రిపబ్లికన్ పార్టీ 125 లోకసభ స్థానాలకు పోటీ చేయనుండి పంద్రెండు వందల శాసనసభ స్థానాలకు పోటీ చేయదలచారు.

పార్టీ కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. డి. ఖోబ్రాగడే నేడు ఇక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు. పార్టీ ప్రచార పర్యటన సందర్భమున శ్రీ ఖోబ్రాగడే, శ్రీ యన్. శివరాజ్, రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు నేడు ఇక్కడికి వచ్చారు.

అస్సాం, బెంగాలు, ఒరిస్సా, కేరళలో తప్ప మిగిలిన రాష్ట్రాలలోపార్టీకి మంచి బలము వున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

ప్రజాస్వామ్య శ్రేయస్సు దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించటమే తమ పరమలక్ష్యం అని పార్టీ అధ్యక్షుడు శ్రీ శివరాజ్ అన్నారు.

రహ్మాన్ చెప్పారు.

లౌకికభావాలుగల ప్రజలందరు యీ మహాసభను బలపరచాలని విజ్ఞప్తిచేస్తూ జాతీయ సమస్యల విషయంలో కేవలం లౌకికవిధానాన్ని అవలంబించటం మాత్రంచేత సంతుష్టి పొందరాదనీ, యీ లౌకిక భావన జాతీయభావాలతోంగా రూపొందాలనీ మౌలానా తెలియజేశారు. భారతదేశంలోని వివిధవర్గాల జాతీయ కార్యకలాపాలను లౌకికవాదంలో తీర్చిదిద్ది ఉత్తేజపరచాలన్నారు.

"శ్రీ నెహ్రూకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డికి మహాసభ లక్ష్యాలను వివరించి ఉన్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా మౌలానా హఫీజుర్ రహ్మాన్ చెప్పారు. ఈ మహాసభ ఏర్పాటుకు అనుమతించవలసినదిగా కోరే ప్రసక్తే లేదన్నారు. తమ యిబ్బందులను పరిష్కరించవలసినదిగా ముందు ముందు శ్రీ నెహ్రూను కోరనున్నందువల్ల ఆయనను యీ మహాసభకు ఆహ్వానించటం జరగదని యింకో ప్రశ్నకు మౌలానా జవాబిచ్చారు.

మైసూర్‌లో నీరా గీతకు స్వస్తి

ప్రభుత్వ నిర్ణయం

హుబ్లి, మే 21: రాష్ట్రంలో నీరా గీతకు స్వస్తిచెప్పాలని రాష్ట్రప్రభుత్వం నిర యించినట్లు మైసూర్ మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ వెల్లడించారు.

నీరా గీయటానికి యిచ్చిన అనుమతి రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందనీ, అనేక సందర్భాల్లో గీతపనివారు కిల్లను బాహాటంగా అమ్ముతున్నారనీ మొన్నరాత్రి యిక్కడ ఏర్పాటైన ఒక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ తెలియజేశారు. అలాంటి దుశ్చర్యలను నివారించే ఉద్దేశ్యంతో యిక మీదట నీరా గీతను నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మైసూర్ మద్యనిషేధ శాఖ మంత్రి విశదంచేశారు. ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయంప్రకారం నీరా గీతకు యిచ్చిన లైసెన్సులను గడువు తీరినమీదట తిరిగి పొడుగించటం జరగదన్నారు.

మైసూర్ రాష్ట్రం అంతటా ఒకే విధమైన మద్యనిషేధ చట్టాన్ని త్వరలో అమలు జరుపనున్నట్లు గూడా మంత్రి వెల్లడించారు.

ఈశాన్య సరిహద్దున రోడ్లు: నెహ్రూ తనిఖీ

బొండిల్లా, మే 20. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేఫాలో కామెంగ్ సరిహద్దు జిల్లాకేంద్రం బోండిల్లాకు ఇవాళ మధ్యాహ్నం చేరారు. శ్రీ నెహ్రూ ఇక్కడ సరిహద్దురోడ్లను తనిఖీ చేస్తారు.

బొండిల్లానుండి 115 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు పొడవునా స్థానిక కొండజాతి మోన్పా తెగవారు, టిబెట్టు కొండిశీకులు కొమ్ము వాయిద్యాలు, చిరతలమేళాలతో ప్రధానమంత్రికి స్వాగతం చెప్పారు.

ప్రధానమంత్రివెంట సరిహద్దురోడ్ల సంస్థ డైరెక్టరు జనరలు మేజరు జనరలుదూలే, బ్రిగేడియర్ మణి, నేఫాలో కమిషనర్ శ్రీ పూరి వున్నారు.

నేఫా పరిపాలన, సైన్యముక్రింద వున్న ఈ ప్రాంతము రోడ్లను సరిహద్దు రక్షణావసరాలకుదక్కువ మార్చారు. చైనా వారి దురాక్రమణ ఫలితముగా ఈశాన్య సరిహద్దుల్లో రోడ్లను శీఘ్రంగా అభివృద్ధి చేయవలసివచ్చినందున నిరుడు ఈ సంస్థను ఏర్పాటు చేశారు. భారీ వాహనాలు నడిచేందుకు వీలుగా రోడ్లను వెడల్పు చేస్తున్నారు.

బోండిల్లావెడుతూ ప్రధానమంత్రి ఇవాళ ఉదయం మిసామరి విమానాశ్రయంలో దిగారు. జిల్లా మాజిస్ట్రేటు శ్రీ బి. కె. భుయాన్, డప్రాంగ్ పోలీసు డి. ఐ. జి. శ్రీ మేనన్‌లతో కలిసి ఈశాన్య సరిహద్దుకు వెడుతూ పుండగా గ్రామస్థులు ఆబ్యాయంగా స్వాగతము చెప్పారు.

ప్రధానమంత్రి మరలరేపు మిసామరి చేరి విమానములో షిల్లాంగ్ వెడతారు.

నాగప్రాంతంలో శాంతిభద్రతలు

అస్సాం గవర్నర్ సందేశం

షిల్లాంగ్, మే 17: నాగ ప్రాంతం ఆంతరంగిక పరిపాలనా సంఘం నేడు కొహీమాలో ప్రమాణస్వీకారమయ్యింది. ఈ సంఘంలో 40 మంది సభ్యులున్నారు. అస్సాం గవర్నర్, జనరల్ ఎస్ ఎం. శ్రీ నాగేష్ తమ సందేశంలో, నేడు ఆ ప్రాంతంలో ఎదురొక్కవలసిన ముఖ్య సమస్య శాంతిభద్రతల స్థాపన అని తెల్పారు. అచటి ప్రజలు హింసాకాండలు దౌర్జన్యాలపట్ల ఆసక్తి మానేంతవరకు రాజకీయంగా గాని తీవ్రంగాగాని అభివృద్ధి సాధించటంకలని వారు చెప్పారు.

గవర్నర్ సందేశాన్ని, సంఘాధ్యక్షుడు చదివి వినిపించారు.

గత జూలైలో నాగ నాయకులు, రాజకీయ నాయకుల సంప్రదింపులు జరుపుకుని పరస్పర శాంతికారణానికి వచ్చారు. ఆ ప్రకారం సాధ్యమైనంత వేగంగా తమ చర్యలను సంఘం క్రిగా అమలు చేయాలని శ్రీ శ్రీనాగేష్ తమ సందేశంలో చెల్లడి చేశారు. ఈ సంఘాన్ని కార్యనిర్వాహక సమితులను ఏర్పాటు చేయటం సంతోషింపదగ్గవిషయాలని వారు పేర్కొన్నారు. నాగా ఘాములల్లో శాంతిని పెలయించి, స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోగల వీలు కల్పించేసమయానికి తాము ఎదురు తెన్నులు చూస్తున్నామని వారు తెల్పారు.

సభ్యులు, వారు ప్రాతినిధ్యంవహించే ప్రాంతాలను విస్తారంగా పర్యటించి అచటి ప్రజలకు గతి కొన్ని మాసాలలో ప్రభుత్వం నాగా ప్రాంతాలలో ప్రవేశపెట్టిన సంస్కరణల వుద్దేశాలను వివరించాలని శ్రీ శ్రీనాగేష్ తెల్పారు.

ప్రభుత్వం నాగప్రజల తమ కాళ్ళ తెలను సక్రమంగా నిర్వహించదగలరనే నమ్మకవిశ్వాసంతోనే క్రొత్తరకం పరిపాలనను ప్రవేశపెట్టింది. ఆ విశ్వాసాన్ని ప్రజలు నిలుపుకోగల రనే ధైర్యగతి తమకున్నదని వారు తెలియజేశారు. సభ్యులు నాగప్రాంతపు శ్రేయస్సుకు తాము చేసే సూచనలను అమలుపెట్టడంలో తాము ప్రాతినిధ్యంవహించే ప్రజల సహకారం లభించేట్టు చూసుకోవాలని వారు వివరించారు. సభ్యుల సూచనలకోసం తాము సదా ఎదురుచూస్తూ వుంటామని శ్రీ శ్రీనాగేష్ తెల్పారు.

గ్రామ, వన్య, కొండజాతుల భూమి హక్కుల ఏర్పాటుసహకార్యాలు ప్రస్తావిస్తూ, గవర్నర్ ఈ సమస్యలన్నీ ఆధునిక పద్ధతులపై రాజకీయ పురోగమనానికి సహకరించే సాధనాలని, నాగప్రాంతం ఇటువంటి స్వయంప్రభుత్వాన్ని మన్నించటం నేర్చుకోవాలని చెప్పారు. ఈ సమితులు సంతృప్తికరంగా కృషిచేయటానికి వాటికి తగు అవకాశాలను అందివ్వాలని, అవి నాగాప్రాంతం అధిక కేంద్రీకరణ క్రింద పనిచేయకుండా సంతోషించగలవని వారు వెల్లడి చేశారు.

గతిమూడేళ్ళుగా నాగా ప్రాంతంలో అభివృద్ధి చక్కదనా సాగుతున్నది. పాఠశాలలు, ఆస్పత్రులు, కాటలు మొదలైనవి నిర్మాణాలకు రుణాలు వ్యయమయ్యాయి. అయితే కేవలం ఎక్కువ కార్యక్రమాలు చేసుకోవటం వల్ల ప్రజలకు లాభం అధికంగా వుంటుందని మాత్రం అపార్థం పడకూడదు. కార్యక్రమాల సంఖ్యతోపాటు వాటిలో నిర్మితమైన పై కూడా మనం దృష్టిని కేంద్రీకరించాలి. పంట పరుగుకొచ్చినట్లు కార్యక్రమాలను అవరాబాదరా చేసుకున్న ప్రణాళిక ప్రకారం హడావుడిగా పూర్తిచేసి కంటే కొద్దిగా ఆలస్యం అయినా మంచిదని గవర్నర్ స్పష్టంచేశారు.

శ్రీ వెంకటేశ్వరా ట్యూటోరియల్
303, గాంధీ వీధి, తిరుపతి.
రండి— ప్రవేశించుడు— విజయము పొందుడు—
S. S. L. C., P. U. C., VII Form-Matric
(A. U. & S. V. U.)
పరీక్షలకు అనుకూలమైన ప్రత్యేక తర్ఫీదు
1961 Sep & Oct. 1962 మార్చి
ఇంగ్లీషు Grammar తో విశదముగా నేర్పబడును.
(Sd) T. Kuppuswamy Iyengar, B.A., L.T.

సూపర్ ఫాస్ఫేటు
అంచే మీయొక్క పూములనుండి
అధిక పంటను
అధిక తరము
అధిక ఆదాయము
అమోఘమైన
ఉత్పత్తిని యిచ్చునది

పండేహందరండి— సూపర్‌ఫాస్ఫేటు ఉపయోగించండి
సదరన్ రీజియనల్ కమిటి
ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా P.B. No 12, మద్రాసు-1.

హ్యూమ్ సెప్టిక్ ట్యాంక్
మరుగుదొడ్లను
శుభ్రపరచుటకు
వీలగును.



శాస్త్రీయమైన పరిస్థితి కొరకు నవీన భవనములలోను, కాలనీలలోను సెప్టిక్ ట్యాంకులు విరివిగా వాడబడుచున్నవి. ఈ సెప్టిక్ ట్యాంకులలో జరిగే బాక్టీరియల్ యాక్షన్ అర్గానిక్ పదార్థము లను ఘన, ద్రవ, వాయు పదార్థములుగా విభజించును. వాయువులు వెంటి పెవుద్వారా బయటికి పోవును. హానిచేయని ద్రవపదార్థం సింకింగ్ పిట్‌లోనికిగాని తోటకు ఉపయోగపడేందుకుగాని, అవుట్ లెట్ ద్వారా పోవును. చిన్నవైన ఘనపదార్థములు స్లడ్జ్ రూపంలో అట్టడుగున చేరి క్రమేణా తీసివేయబడును.

సైజు డయా.	కెపాసిటీ.	ధర (నికరం)
30 అం.	15 మంది వ్యక్తులకు	రు. 225/-
36 "	25 "	260/-
41 "	30 "	335/-
48 "	50 "	420/-

తయారుచేసి సప్లయిచేయువారు:
ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ, లి.,
హెడ్డాఫీసు: కన్జ్యూమర్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1
ఫోన్: 262994 తంతి: HUMEPIPE
ఇండియా, సిలోన్‌నందంతట ఫ్యాక్టరీలు గలవు.
మద్రాసు బ్రాంచి: ఎడ్వర్డు ఎలియట్ రోడ్ మద్రాసు-4. ఫోన్: 71476
ఆంధ్రప్రదేశ్ బ్రాంచి: పోస్టుబాక్సు నెం. 104 హైదరాబాద్. ఫోన్: 2288

భారతీయ ముస్లిం మహాసభ లక్ష్యాలు

హఫీజుల్ రహ్మాన్ వివరణ: ఎన్నికలదృష్ట్యా ఏర్పాటైనదన్న ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, మే 20: జూన్ 10 న ప్రారంభం అవుతున్న భారతముస్లిం మహాసభ, కులమత ప్రసక్తిలేని లౌకిక రాజ్యాంగానికి, జాతీయ ఐక్యతకు అనుగుణంగా జాతీయ స్థాయిలో ముస్లింల సమస్యలకు ఆచరణ సాధ్యమైన పరిష్కార మార్గాలను రూపొందించటానికి యత్నిస్తుందని పార్లమెంటు సభ్యుడు మౌలానా హఫీజుర్ రహ్మాన్ పేడిక్కడ విశదంచేశారు.

ఈ మహాసభను ఏర్పాటుచేస్తున్నవారికిగాని ఆ మహాసభకుగాని కులతత్వంతో ఎలాంటి ప్రమేయములేదని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆయన నొక్కి చెప్పారు. ముస్లిం మహాసభ ఆహ్వానసంఘానికి వీరు అధ్యక్షులు.

జమయత్ ఇస్లామీగాని ముస్లింలీగుగాని మహాసభ నిర్వాహకులలో లేరనీ, అవిరెండూ మతసంబంధమైన సంస్థలు కావటంవల్ల వాటి సభ్యులకు ఎవరికీ ఆహ్వానాలు పంపటం లేదనీగూడా మౌలానా హఫీజుర్ రహ్మాన్ వెల్లడించారు.

పార్లమెంటు సభ్యుడు విదేశాంగ వ్యవహారాలశాఖలో మాజీ మంత్రి అయిన డాక్టర్ సయ్యద్ మహమ్మద్ యీ మహాసభకు అధ్యక్షులుగా ఉండటానికి తాత్కాలికంగా అంగీకరించారని ఆయన తెలిపారు.

వచ్చే ఎన్నికల దృష్ట్యా యీ ముస్లిం మహాసభను ఏర్పాటు చేస్తున్నారన్న వార్తలను ఖండిస్తూ, ఒక పరిమితి ఆశయాన్ని పురస్కరించుకొని యీ సభ ఏర్పాటవుతున్నదనీ, అంతేగాని యిది ఒక శాస్వతమైన వేదిక కాబోదనీ ఆయన స్పష్టం చేశారు.

తాను అమోదించిన నిర్ణయాలను అమలు జరపటంకోసం ముస్లిం మహాసభ ఒక ఆచరణ సంఘాన్ని గూడా నియమించువచ్చు.

భారతదేశం స్వతంత్రమై లౌకికమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అమలు జరిపిన తరువాత, తమకు సంక్రమించిన రాజ్యాంగ హక్కులను అనుభవించటానికి భారతీయ ముస్లింలకు సరిఅయిన ప్రోత్సాహం లభించటంలేదు. శాసన సభలలోను, చెలుపలగూడా సామూహికంగాను, వ్యక్తిగతంగాను కృషి జరుగుతున్నప్పటికీ యింతవరకు చెప్పుకోదగిన ఫలితాలు ఒనగూడలేదు.

దేశంలోని మిగతా అల్పసంఖ్యాక వర్గాలన్నిటికంటె పెద్దదైన ముస్లిం అల్పసంఖ్యాక వర్గంలో నిరాశా నిస్పృహలు యింకా నిలిచి ఉండటం 'జాతికి అనారోగ్య లక్షణం.'

'ఈ పరిస్థితులో జాతీయ ఐక్యతను సాధించాలంటే, జాతీయ కార్యకలాపాలలోను, తమకు సంక్రమించిన పౌరహక్కులను అనుభవించటంలోను, సాంఘిక, సాంస్కృతిక, విద్యా, ఆర్థికాభివృద్ధి నిమిత్తం అమలుజరుగుతున్న యీ పథకాలు అన్నిటిలోను పరస్పర అవగాహన అనే సత్సంప్రదాయాల ప్రాతిపదికపై భారతీయ ముస్లింలకు సరి అయిన స్థానం కల్పించటం ఎంతో అవసరం." అని మౌలానా హఫీజుర్ రహ్మాన్ చెప్పారు.

లౌకికభావాలుగల ప్రజలందరు యీ మహాసభను బలపరచాలని విజ్ఞప్తిచేస్తూ జాతీయ సమస్యల విషయంలో కేవలం లౌకికవిధానాన్ని అవలంబించటం మాత్రంచేత సంతుష్టి పొందరాదనీ, యీ లౌకిక భావన జాతీయభావాలతోంగా రూపొందాలనీ మౌలానా తెలియజేశారు. భారతదేశంలోని వివిధవర్గాల జాతీయ కార్యకలాపాలను లౌకికవాదంలో తీర్చిదిద్ది ఉత్తేజపరచాలన్నారు.

"శ్రీ నెహ్రూకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డికి మహాసభ లక్ష్యాలను వివరించి ఉన్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా మౌలానా హఫీజుర్ రహ్మాన్ చెప్పారు. ఈ మహాసభ ఏర్పాటుకు అనుమతించవలసినదిగా కోరే ప్రసక్తే లేదన్నారు. తమ యిబ్బందులను పరిష్కరించవలసినదిగా ముందు ముందు శ్రీ నెహ్రూను కోరనున్నందువల్ల ఆయనను యీ మహాసభకు ఆహ్వానించటం జరగదని యింకో ప్రశ్నకు మౌలానా జవాబిచ్చారు.

మద్రాసు పార్టీలు:

పల్లవరం-మీనంబాకం మధ్య రైలు ప్రమాదం

మద్రాసు, మే 21: మీనంబాకం-పల్లవరం మధ్య నిలిచిపోయిన గుడ్సు బండి వెనుకభాగంతో గుద్దుకొన్నందున ఎలెక్ట్రిక్ రైలు ప్రయాణికులు నలుగురు స్వల్పముగా గాయపడ్డారు. ఇంజను చెడిపోవటంవలన గుడ్సుబండి నిన్నరాత్రి ఈ రెండు స్టేషనుల మధ్య నిలిచిపోయింది.

గాయపడినవారిలో ముగ్గురిని పెరంపూరు ఆస్పత్రికి చేర్చి చికిత్స చేసినట్లు మరొకరికి తాంబరం ఆస్పత్రిలో చికిత్స జరిగినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. నలుగురిని ఇవాళ ఆస్పత్రినుండి విడుదల చేశారు.

ఎలెక్ట్రిక్ రైలు పల్లి ఢీకొన్న ఫలితముగా గుడ్సు రైలుపెట్టె పగటి పట్టాలు తప్పింది. దానిని ఎత్తి పరాయిరైలుపోళ్లు పొగటకు వాలంగు గంటలు పట్టింది.

రష్యా కిరసనాయిల్

మద్రాసు, మే 20: ప్రథమముగా మద్రాసులో రష్యా కిరసనాయిలును పరభరా చేస్తున్నారు. 10 లక్షల గాలనుల కిరసనాయిలతో రష్యా కైల వాహకనౌక ఇవాళ్లమధ్యాహ్నం ఇక్కడికి చేరింది. భారత ప్రభుత్వ సూచనపై ఇక్కడ సూచి గిడంగులు లేనందున ప్రయోటేలు కంపెనీ తాలూకు గిడ్డంగిలో ఈ సరుకును దింపే ఏర్పాట్లు చేశారు. వారు ఆ సూచెను విక్రయానికి విడుదల చేస్తారు. రష్యా సూచెకు ఇతర సూచెకు ధరలో తేడా ఏమీ వుండదు.

మద్రాసు, మే 20: అనతికాలంలోనే సేలం జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటే ఒక కార్యక్రమం కలదు పిసోంది. తృతీయప్రణాళికలో తీయచిగా పల్లిలో ప్రాంతీయ ఇంజనీరింగ్ ఉన్నత విద్యాసంస్థ ఏర్పాటుకు దక్షిణజిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకుఅవకాశముకల్పించివున్నారు. ఈ రెండుగాక ఇప్పుడు సేలంలో ఒక కళాశాలను ఏర్పాటు చేయదలచారు. బహుశా ఇది 1962-63 విద్యాసంవత్సరంలో ఏర్పడవచ్చును.

దేవాలయం కొలనులో ఇద్దరి పిల్లల మరణం

మద్రాసు, మే 20: నిన్న మధ్యాహ్నం ఇద్దరు పిల్లలు ట్రిప్లికేన్‌లో దేవాలయం కొలనులో మునిగి మరణించారు. జేకేంద్రన్ (10) అరుణాచలం (18) అనేవారు మధ్యాహ్నం తండ్రి తమ బంధువులేశారు. స్నానము చేసేందుకుదిగినారిద్దరూ మునిగిపోయారని అనుకుంటున్నారు. వారిని పోలీసు వారు నీళ్లలో కేకలను చూచి పోలీసులకు ఫోను చేయగా వారు అగ్నిమాపక దళీయులవారిని పంపారు. వారు శవాలను పైకి తీశారు.

రబ్బరు పరిశ్రమ

న్యూఢిల్లీ, మే 18: రోడ్డు అభివృద్ధి పరచేందుకుగాను అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి; కలకత్తా రేవు అభివృద్ధికి ప్రపంచబ్యాంకునుండి ఋణాలు సేకరించే నిమిత్తమే సంప్రతింపులు జరిపేందుకు నవాణాశాఖ కార్యదర్శి వాషింగ్టన్ వెళుతున్నారు.

కలకత్తా రేవు అభివృద్ధికిగాను 1956 ప్రపంచబ్యాంకు 29 మిలియన్ డాలర్లు ఋణాలు యిచ్చింది.

తిరువనంతపురం, మే 20: కేరళ అభివృద్ధి పరచేందుకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి; కలకత్తా రేవు అభివృద్ధికి ప్రపంచబ్యాంకునుండి ఋణాలు సేకరించే నిమిత్తమే సంప్రతింపులు జరిపేందుకు నవాణాశాఖ కార్యదర్శి వాషింగ్టన్ వెళుతున్నారు.

కలకత్తా రేవు అభివృద్ధికిగ

"కావలెను-శాఖాహారపు, సూపాహారపు వంటపనివారు కర్నూలు మెడికల్ కాలేజి మెస్సు హాస్టలుకు. జీతము పనిని బట్టి రు. 100/-వరకు"

కావలెను

15-6-61 నుండి పూర్తివిద్యార్హత గల కుట్టు పని & డ్రాయింగు ఉపాధ్యాయులు (తెలుగు) కావలెను. దరఖాస్తులు కరస్పాండెంటు, ఎ.బి.ఎమ్. కాలేజి ఉన్నతి పాఠశాల, నెల్లూరు-2 వారికి పంపవలెను. నెల్లూరు బాలికల పాఠశాల ఇన్స్టిట్యూషను ఒక కాపీని పంపవలెను.



ప్రకటన

హార్డువేర్ సేజరు 40 హార్సు పవరు గల డీజిలు అయిలుతో నడుపబడే ట్రాక్టరు సరియైన కండిషనులో వుంది. తిరుగుతూ వున్నది. అమ్ముకమునకు వున్నది. దీనికి కండిషన్‌లో కమాయుకట్టులుగల కొత్త టైర్లు 34-7 వున్నవి. యిందుపరికరములు, కట్టిపెటకు బ్లేడ్ (3 పాయింట్లు) కండిషనుగల ట్రక్కుతో పాటు అమ్ముకమునకు సిద్ధముగా వున్నది.

మాచెర్ల హనుమంతరావు, మెకానిక్ విష్ణ్వేశ్వర లారీ షెడ్డు, ఏలూరు.

ప్రకటన

తమిళ పంచాయితి పనితీలో గల ఆయుర్వేద వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్లుగా పనిచేయుటకు G.C.I.M. లేక L. I. M. డిగ్రీ పొందినవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నది. పై డిగ్రీ లు గలవారు, తమిళ బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరుగారికి 25-5-61 తేదీలోపల దరఖాస్తులు పంపుకొనవలయును. ధరఖాస్తులలో పుట్టినతేది కూడా తెలుపవలెను. పరీక్షిత్టు సకళ్ళు ధరఖాస్తులలో పంపవలయును.

తమిళ 18-5-61 | (సం) శ్రీరామమూర్తి, బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు

ముద్రాను ప్రభుత్వము. స్టేషనరీ, ప్రింటింగ్ డిపార్టుమెంటు

వేలం నోటీసు

ఉపయోగములేని స్టేషనరిసామానులు బ్యాలెన్సు షీటర్లు, డూప్లికేటర్లు. కౌంటింగ్ దస్తీలు, గవర్నమెంటు స్టేషనరిస్టోర్సు, పబ్లిక్ లైన్ బీచ్. ముద్రాసు-1 తేదీ 21-6-61 మధ్య 12 గంటలకు బహిరంగవేలములో అమ్మబడును.

ఇతర వివరములకు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్ స్టేషనరిస్టోర్సు, పబ్లిక్ లైను బీచ్, ముద్రాసు-1 వారికి వ్రాసుకొనవలెను.

పి. డి. జానకిరామన్, జి. ఎ. ఎస్. కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్ ముద్రాసు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిరక్షణ దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిరక్షణ చిరునామాయున్నూ పంపగానే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితక్రమము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి పెద్దలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని క్షేమములు, లాటరీ, అకస్మాత్తు లాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న. పైసలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ప్రయోజనము లేనైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మీ పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.

భారత నౌకాదళము

విశాఖపట్నంలోని భారత నౌకాదళమునకు క్రింద కనబరచిన వాటిని సప్లయి/సర్వీసు చేయుటకు ఆమోదింపబడిన కంట్రాక్టర్లుగా రిజిస్టర్ చేయుటకు ఫరములనుండి/ఆర్థిక సామర్థ్యముగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నది. కంట్రాక్టు విలువ, కంట్రాక్టు కాలము క్రింద వాటి కొరకుగా తెలుపబడినది.

కంట్రాక్టు వివరాలు	సుమారు కంట్రాక్టు విలువ (సంవత్సరమునకు) రు.
I. లేస్ విక్రయపలింగు యార్డు, విశాఖపట్నం	
(ఎ) తాజాకూరగాయలు, చేపలు, పక్షులు, గుడ్లు సప్లయి	3,18,200/-
(బి) కాయకూరలు, పండ్లు, ఉర్లిగడ్డలు, ఉల్లిగడ్డలు సప్లయి	1,80,200/-
(సి) బస్ సప్లయి ...	8,400/-
(డి) వంట చెఱకు, బొగ్గు, నున్నము, కిరోసిన్/స్టోకీడి నున్నము సప్లయి...	50,500/-
(ఇ) సంబార సామానులు ...	22,000/-
II. ఐ. ఎన్. ఎస్. నర్సర్స్, విశాఖపట్నం.	
(ఎ) బాలుర తోలు పాదరక్షల రిపేరు ...	19,300/-
(బి) సర్వీస్ యూనిఫారములు కుట్టుట ...	43,800/-
(సి) సివిలియన్ యూనిఫారములు కుట్టుట ...	500/-
(డి) సిక్ బే లినన్ వాషింగ్ ...	1,500/-
(ఇ) పబ్లిక్ క్లాతింగ్ వాషింగ్ ...	2,100/-
III. నేవల్ ఆర్మమెంట్ డిపో, విశాఖపట్నం.	
తూకము చేయు మిషీనులు, సుండ్రీ పేగు/ఓవర్ హాలింగ్/పెయింటింగ్ ...	1,400/-

ఇవికంటాక్టు చెల్లించు వ్యక్తులు, ఫరములుమాత్రమే రు. 50,000 మించిన విలువగల కాంట్రాక్టులకు నమూదు చేసిన జాబితాలోని కంట్రాక్టర్లుగా అంగీకరింపబడుదురు. సప్లయి మరియు సర్వీసు చేయవలసిన కాలము ఏప్రిల్ 1 వ తేదినుండి సెప్టెంబరు 30 వ తేదివరకు, పైన I లోని 1, 2, 3, 4 విభములకు మార్చి 31 వ తేదినుండి, మిగిలినవాటికి ఏప్రిల్ 1 వ తేదినుండి మార్చి 31 వ తేదివరకు. DA—203(2)/61

లావోస్ తటస్థ విధానం నిర్ణయానికి మండలులు

జెనీవా సభ చేనియామకం: మీనన్

వెల్లడి: అమెరికా వైఖరిపై వ్యాఖ్యలు

జెనీవా, మే 21: లావోస్ తటస్థవిధాన నిర్ణయానికి పరిశీలకమండలులను లావోస్ మహాసభ నియమించవచ్చునని నిన్న నిక్కడ రూఢిగా తెలియవచ్చింది.

లావోస్ తాటస్థ్య రక్షణ పద్ధతులనుకూడా మహాసభ ముందుంచి నిర్ణయించవలసి వున్నది. ఆ కార్యభారంతో పాల్గొనే తటస్థవిధాన నిర్ణయం సులభతర మైనదని పాశ్చాత్యరాజ్యాల అధికారవర్గాలు చెప్పుకొంటున్నవి.

ఇకముందు జరుగనున్న చర్చలలో అమెరికా వైఖరికి ప్రాధాన్యం వుండగలదు. తన మిత్రరాజ్యాలకంటె కఠిన వైఖరిని అమెరికా అవలంబిస్తున్నది.

లావోస్ తటస్థ విధానాన్ని అవలంబించాలని సమస్త రాజ్యాలూ భావిస్తూ వుండగా పాశ్చాత్య రాజ్యాల వైపు మొగ్గుచూపే తాటస్థ్యాన్ని అది అవలంబించాలని అమెరికలు వాదిస్తున్నారు.

మహాసభ దీర్ఘకాలంపాటు జరగకూడా కైనా ఆ మేరికనులు సిద్ధపడుతున్నారు. తమకు అనూదయోగ్యమైన రాజీపథకం రూపొందగలదా? అని వారు సందేహిస్తున్నారుకూడా.

అజ్ఞాయిషీ సంఘాన్ని పంపివేసే అధికారం

ఏ లావోస్ ప్రభుత్వానికి వుండరాదని మీనన్

బొంబాయి, మే 20: లావోస్ మహాసభకు హాజరైన భారత ప్రతినిధి వర్గం నాయకుడు, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటిరాత్రి యిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ లావోస్ అజ్ఞాయిషీ సంఘం ఏదో తాత్కాలికంగా పని చెయ్యదని, ఏ లావోస్ ప్రభుత్వమూ దానిని లావోస్ నుంచి వెళ్లిపోవలసిందని ఆదేశించజాలదని అన్నారు.

"1954 లో జెనీవాలో జరిగిన మహాసభ ఈ అజ్ఞాయిషీ సంఘాన్ని నియమించింది. అప్పటినుంచి అది ఒడుదుడుకులు లేకుండా సాఫీగా పనిచేస్తూనే వున్నది కాని అప్పటి లావోస్ ప్రభుత్వం లావోస్‌లో అజ్ఞాయిషీ సంఘం వుండేందుకు అభ్యంతరం చెప్పింది. దరిమిలా అజ్ఞాయిషీ సంఘం రద్దయిపోయినట్లు భావించబడే పరిస్థితి ఏర్పడింది" అని శ్రీ మీనన్ వివరించారు.

ఇంతకుముందు రక్షణమంత్రి పత్రికా రచయితలతో ముచ్చటిస్తూ ముందు ఏర్పడగల ఏ లావోషియన్ ప్రభుత్వము అజ్ఞాయిషీ సంఘాన్ని లావోస్ నుంచి తిరలిపోవలసిందని కోరరాదని, సమస్యకు సంబంధించిన అన్ని పక్షాలూ సమ్మతిస్తేనే ఉపసంహరణ జరగాలని అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలపై విమర్శ

శ్రీకృష్ణమీనన్ ఇంకాయిలా వాక్రుచ్చారు

"జెనీవా మహాసభ అంతర్జాతీయపర్యవేక్షణలో శాంతి సంఘం, విధులను నిర్వహించాలి. ఏదో ఒక పక్షానికి గుంచిందలేదు కదా అని ఆ సంఘం నిపేక్షను తూర్పారబట్టడంకూడా తగదు.

1954 లో జెనీవా మహాసభ పూర్తి అయినమీదట కొన్ని పాశ్చాత్య రాజ్యాలు లావోస్ రక్షకులమంటూ బయలుదేరినవి. చివరకది ఉభయ రాజ్యవర్గాలు అయుధాలనుకొల్లలుగా సప్లయి చేయడానికి దారితీసింది. ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థకూడా తలయెత్తింది.

ఇకమీదట ఇట్టి పరిస్థితి ఆస్కారమివ్వరాదు. తటస్థ లావోస్ రక్షణ వ్యవస్థలోకి ఈడ్వబడే పరిస్థితి రానివ్వరాదు.

గ్రోమికో పథకం

"తటస్థ లావోస్‌కు సమకూర్చే సహాయంపైకూడా ఒక విధమైన అజమాయిషీ వుండాలి. ఒక విధమైన అంతర్జాతీయ సంస్థ పరంగా సహాయం అందజేయాలి. ఈ సంస్థను జెనీవా మహాసభ నియమించాలి. "లావోస్‌కు సహాయ స్వరూపంపై సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ అండ్రీ గ్రోమికో ఒక పథకాన్ని తయారుచేస్తూ వున్నారు.

"లావోస్ మహాసభలో ఒప్పందం రూపొందడానికి పరిస్థితులు చాలా అనుకూలంగా వున్నవి. మహాసభలో సాల్గొన్న ప్రతిదేశమూ ఇతర దేశాల విధానాలను, వైఖరులను, చర్యలను విమర్శించినప్పటికీ అమితమైన సహనసద్భావాలను ప్రదర్శించింది. కొన్ని మహాసభకు హాజరైన వివిధ లావోషియన్ వర్గాలుకూడా వివాద పరిష్కారంపట్ల అమితకాంక్షను వ్యక్తం చేసినవి.

ఆయుధాలసప్లయి నిలుపుదల

బొంబాయి జర్నలిస్టుల సంఘ సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ లావోస్ భవిష్యత్తు గురించి జెనీవా సభలో ఒప్పందం కుదరగానే పైటి ప్రాంతాలనుంచి లావోస్‌కు అయుధాల సప్లయిని నిలిపివేయడమే కాక ఉన్నవాటి జాబితా ఇతరవివరాలు సేకరించబడగలవన్నారు.

ఇకముందు లావోస్‌కు ఏ మేరకు అయుధాలు, మందుగుండు అవసరమో జెనీవా ఒప్పందం ఉదహరించగలదని కూడా చెప్పారు.

మహారాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. భూషణరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

లావోస్‌కు యిచ్చే ఆర్థికాది సహాయము లావోస్‌ను ప్రాక్పశ్చిమ రాజ్యకూటాలలో జేరినప్పుడూ మొగ్గు చూపేదిగా వుండరాదని, అలా మొగ్గు చూపనిస్తే వివాదాలు తిరిగి ఉత్పన్నం కాగలవని శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగంలో నిశదపరిచారు.

లావోస్ సమస్యా పరిష్కారానికి జరిగే ఒప్పందాలన్నింటికి పూర్వపు ఒడంబడికలే మూలాధారాలు కాదగునని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదన్నారు.

అజ్ఞాయిషీ సంఘంలో భారత్ పని చేస్తున్నందూల భారత రక్షణాశాఖలోని సిగ్నల్స్ ప్రతినిధులను మరికొందరిని లావోస్‌కు పంపవలసి వస్తున్నదని అందుచేత సిబ్బంది తగ్గి యిబ్బందులకు గురికావలసి వస్తున్నదని అన్నారు.

లావోస్ సభలో రష్యా, అమెరికాలు భయితం సూదాధాన సైఖరి ప్రదర్శించడం శుభసూచకమన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కెనెడీ-క్రుశ్చేవ్‌లు సంభాషించదలచడాన్ని భారత్ హర్షిస్తున్నదన్నారు.

చెన్ యీతో జరిపిన చర్చలు

భారత్, చైనాలకు సంబంధించిన ముఖ్యవిషయాలేమైనా చైనా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ చెన్ యీతో ముచ్చటించారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా "ఆ విషయాలే మాట్లాడలేదు" అని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

ఈ సెలాళరుకు జెనీవాకు తిరిగి వెడతానని భారత ప్రతినిధివర్గ నాయకుడు అన్నారు.

లావోస్ సభ:

అజ్ఞాయిషీ సంఘానికి ఇతోధిక అధికారాలు

అమెరికా సూచన: వియత్‌మిన ఖండన

జెనీవా, మే 20: లావోస్‌పై చతుర్దశ రాజ్య మహాసభ ఆరవ సమావేశం నిన్నటికి పూర్తి అయ్యేటప్పటికి సమస్యా పరిష్కారానికి స్థూలమైన ఒప్పందం రూపొందుతున్నదనే ఆశాభావం కానవచ్చింది. తిరిగి సోమవారంనాడు చర్చలు కొనసాగుతవి.

నిన్న సప్తమసమావేశంలో ఉత్తర వియత్ నామ్ ప్రతినిధి శ్రీ ఉంగ్ వాన్ ఖాన్ ప్రసంగిస్తూ, అజమాయిషీ సంఘం లావోస్‌లోని ఏ ప్రాంతంలోనికైనా వెళ్ళేందుకు అధికారం కలిగివుండాలని, దానికి స్వయంరవాణాసౌకర్యాలు వుండాలని అమెరికాచేసిన ప్రతిపాదనలను ఖండించారు.

ఇది సైనికజోక్యానికి మారు రూపమని, లావోస్ ప్రభుత్వాన్ని త్రోసి రాజనే ప్రమాదం ఇందులో కలదని ఆయన కొక్కిచెప్పారు.

ఆగ్నేయ ఆసియా రక్షణవ్యవస్థ ధోరణిని కూడా ఆయన విమర్శించారు. ఈ వారాంరంభంలో జెనీవాచేసిన విమర్శల ధోరణిలోనే ఈ విమర్శలుకూడా సాగినవి.

వియన్‌తియాన్ ప్రభుత్వం లావోస్ మహాసభను నేడుకూడా బహిష్కరించినది. మరికొన్ని దేశాల ప్రతినిధివర్గాల నాయకులు తమ తమ రాజధానీనగరాలకు తిరిగివెళ్లారు. అయినా స్థూలమైన ఒప్పందం రూపొందుతున్నదనే ఆశాభావం కానవస్తున్నది.

బ్రిటిష్, ఫ్రెంచి, భారత, కెనెడియన్ ప్రతినిధివర్గాలనాయకులు నిన్నటి సమావేశం ప్రారంభింకాకముందే జెనీవానుంచి బయలుదేరి వెళ్లారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నేడు ఇక్కడినుంచి తిరిగి వెళ్ళనున్నారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గానికి నాయకుడుగా శ్రీ హోమేసానే ఇక శ్రీ మాల్కం మాకోనాల్డ్ వ్యవహరిస్తారు.

తర్వాతి సమావేశం మే 22-వ తేదీన సోమవారంనాడు జరుగుతుంది.

హోమ్ వివరణ

లండన్, మే 20: లావోస్ మహాసభలో బ్రిటిష్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ జెనీవానుంచి యిక్కడకు తిరిగిరాగానే విలేకరులతో ముచ్చటిస్తూ లావోస్‌కు సంబంధించిన అంతర్జాతీయ యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘానికి యివ్వదగు అధికారాలపై జెనీవాసభలో యింకా ఎట్టి నిర్ణయాలు జరిగి వుండలేదని అన్నారు. ఈ విషయం యింకా పరిష్కారం కాకుండా వుందని చెప్పారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"లావోస్ తాటస్థ్యం పాటించాలని చెప్పి ప్రయోజనంలేదు. ఆ తాటస్థ్యాన్ని సాధించే యంత్రాంగం పైటి దేశాల జోక్యానికి అతీతంగా వుంటేనే ఏమైనా లాభంవుంటుంది.

"మొదట లావోస్ మహాసభ ప్రారంభం కానే కాదేమోనని భయపడినాను. కాని చర్చలను మొత్తానికి ప్రారంభించగలిగాము. ఇది మేము నిర్వహించిన మొదటి ఉత్తమకార్యం.

"తర్వాతి ప్రతినిధులూ లావోస్ తాటస్థ్యంపట్ల విశ్వాసాన్ని ప్రకటించినట్లు కొన్నట్లు ప్రకటించినవిగూడా.

"లావోస్ సభలో ఎవ్వరూ సవివరమైన ప్రతిపాదనలు చెసివుండలేదు. అట్టివి వస్తవని, ఒప్పందానికి అవి దారి తీస్తవని మేము ఆశిస్తున్నాము."

జెనీవా, మే 19: లావోస్ లో అంతర్జాతీయ అజ్ఞాయిషీ సంఘంను పటిష్టం చేసేందుకు యింకా ఎక్కువ మంది, సామగ్రికావాలని కెనడాచేసిన విజ్ఞప్తిని పరిశీలించడానికి బ్రిటిష్, రష్యా విదేశాంగమంత్రులు నేడిక్కడ సమావేశమయ్యారు.

రాయలనాటిక కళాపరిషత్తు

నాటక - నాటికల పోటీలు

ప్రొద్దుటూరు, మే 17: మానవ జీవితం సుఖవంతం, ఆనందదాయకంగా తీర్చిదిద్దుకొనడానికి కళారాధన, కళా పోషణ అలవరచుకోవాలని ప్రఖ్యాత సినీ దర్శకుడు, నిర్మాత శ్రీ బి. యన్. రెడ్డి (ఎం.ఎల్.సి) యిక్కడ జరిగిన శ్రీ రాయల నాటిక కళా పరిషత్తు తృతీయ వార్షికోత్సవంలో చెప్పారు.

కడపజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ బి. యన్. రెడ్డి, శ్రీమతి లక్ష్మీరాజ్యంకు పరిషత్తువారు సన్మానము చేశారు. కుమారి నాగమణి, కుమారి గీతాంజలి నృత్యప్రదర్శన చేశారు. శ్రీ బసవరాజు సుబ్బారావు "మాయ సభ" ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. పి. సుబ్బారావుడు పరిషత్తు నివేదిక సమర్పించారు. శ్రీ బి. యన్. రెడ్డిగారికి పరిషత్తు తరఫున పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. యస్. సుబ్బారావు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీ కె. యస్. సుబ్బారావు బళ్ళారి రాఘవాచార్యుల దివ్యస్మృతిచిహ్నంగా ఏర్పరచిన "రాఘవనగరి"లో శ్రీరాయల నాటిక కళాపరిషత్తు యాజమాన్యవారం రోజులపాటు నాటక - నాటికల పోటీలు జరిగాయి. పోటీలలో సుమారు 22 సంస్థలు ఆంధ్రదేశంలోని పలు ప్రాంతాలనుంచి వచ్చి పాల్గొన్నవి.

పోటీ న్యాయాధిపతులుగా శ్రీ బసవరాజు సుబ్బారావు (విజయవాడ), శ్రీ పి. నాగేశం(తిరుపతి), శ్రీ కొడాలి చంద్రమౌళీశ్వరరావు (ఏలూరు) వ్యవహరించారు.

పోటీలలో గెలుపొందినవారి వివరాలు ఇవి:—

సాంఘిక నాటకం: ప్రథమబహుమతి కర్నూలు అభ్యుదయ కళాసమితివారి "ఇన్‌స్పెక్టర్ జనరల్," రెండవ బహుమతి గూడూరు ఆంధ్ర అభ్యుదయ నాట్యమండలివారి "చేసినవాపం కొళికపోయినా" ఉత్తమనటుడుగా శ్రీ ఏ. కోదండరామయ్య, ఉత్తమ నటి శ్రీమతి శకుంతలాదేవి.

పౌరాణిక నాటకాలలో: ప్రొద్దుటూరు భరతమాత నాట్యమండలి "కృష్ణతులాభారం" నాటకానికి ప్రథమ బహుమతి. ఉత్తమ నటుడు శ్రీ కె. నాగభూషణం. ఉత్తమ నటి శ్రీమతి పి. రాజ్యం.

నాటికలలో: ప్రథమ బహుమతి గుంటకల్లు రామా అమెచ్యూర్స్ వారి "తిమ్మరుసు" రెండవ బహుమతి ఒంగోలు నవకళాసమితివారి "సుడిగుండం." ఉత్తమ నటుడు శ్రీ ఎ. బలరాం, ఉత్తమ నటి కుమారి సావిత్రి. రచనకు "సంజరం" నాటిక రచయిత శ్రీ అవసరాల సూర్యారావు, "సాలెగూడు" రచయిత శ్రీ కె. మల్లికార్జునరావు. వీరికి బహుమతి సమర్పణ పిమ్మట కార్యదర్శి శ్రీ పి. యస్. రాయడు వందనసమర్పణ చేశారు.

గూడూరు అర్బన్ బ్యాంకు డైరెక్టరు

గూడూరు, మే 16: స్థానిక సహకార అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం శ్రీ దొడ్లె సుందరరామిరెడ్డి అధ్యక్షతను స్థానికి బాలికల ఉన్నతి పాఠశాలలో జరిగింది. కార్యదర్శి శ్రీ సి. వి. రత్నం నివేదిక సమర్పించగా ఆమోదించారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి డైరెక్టర్లుగా కిందివారిజాబితాను ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీయుతులు డి. ఎస్. రెడ్డి, పసుపులేటి సిద్ధయ్య నాయుడు, పూడి వీరరాఘవయ్య నాయుడు, తాడిపర్తి సంకటరత్నం పంతులు, జనాబ్ ఓదూరు షరీఫ్ సాహెబ్, కర్రేటి జానకిరామరెడ్డి, భాస్కరం రామనాథంగార్లు. డెలిగేటు శ్రీ పి. సిద్ధయ్యనాయుడు.

ఆలపాడులో విద్యుద్దీపాలు

తెనాలి, మే 15: ఆలపాడు గ్రామ పంచాయతీ విద్యుద్దీపాలకు శాసన సభ్యుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ప్రారంభోత్సవం చేశారు. అదే సమయంలో శ్రీ వీరాంజనేయ రైసుమిల్లుకు జిలాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పేదూరు నాగేశ్వరరావు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంలో జరిగినసభకు శ్రీ పేదూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ తిన్నీగు వెంకటశిర్మరావు స్వాగతం చెప్పి సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ మిక్కిలినేని భగవంతరావు, శ్రీ జొన్నకూటి ఆదినారాయణ ప్రసంగించారు. (స్వ. వి.)

స్వామి తత్వానంద జయంతి ఉత్సవాలు

గూడూరు సభల విశేషాలు

గూడూరు, మే 18: కృష్ణా జిల్లా గూడూరులో శ్రీ స్వామితత్వానంద జయంత్యుత్సవాలు జయప్రదంగా జరిగాయి. ఈ సందర్భంలోనే శిల్ప పారిశ్రామిక సదస్సు, శిల్పకళా ప్రదర్శనం ఏర్పాటుచేశారు. ఈ సదస్సును మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ప్రారంభించారు. శిల్పకళాప్రదర్శనను డా. రాళ్ళపల్లి అచ్యుతరామయ్య ప్రారంభించారు. గూడూరుపంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్షత వహించారు. గూడూరు బి. డి. వో శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులు సదస్యులకు స్వాగతమిచ్చారు. మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సదస్సును ప్రారంభిస్తూ శిల్ప పారిశ్రామికులు ఇటి సదస్సులతో అసంఖ్యాకంగా పాల్గొని ఒక సాయకత్వం క్రింద కృషిచేసి తమతమ కోరికలను ముక్తకంఠంతో తెలియపరచిన తాను గానీ, ప్రభుత్వంగాని తప్పక సహాయపడగలదని హామీఇచ్చారు. శ్రీ ప్రసాద్ శర్మ, మెప్పనవారిచే లలిత సంగీతకచ్చేరి జరిగింది. శ్రీ కారిక్ హరికథా కాలక్షేపం శ్రీ ఉమ్మడి సింగుపేరయ్యభాగవతార్ చేశారు.

కేదపాలాయణం భగవద్గీతా పఠనంతో రెండవరోజు సభజరిగింది. పద్రంగము, కమ్మరకము, ఇత్తడిపని, బంగారపు జరిగింది. పని శిలా శిల్పాలుచేయు శిల్ప పారిశ్రామికులకర్థిక, సాంఘిక, విజ్ఞాన కాభివృద్ధి గురించి పలువురు అధికారులు, అవధాకోర ప్రముఖులు గుదీర్ఘమైన చర్చలు శ్రీ కడాలు సూర్యప్రకాశరావు అధ్యక్షతను జరిపి శిల్ప పారిశ్రామికుల ఆర్థిక సాంఘికాభివృద్ధిని గురించి తీర్మానాలు చేశారు.

మధ్యాహ్నం శ్రీ స్వామి తత్వానంద తత్వ ప్రచారసభ శ్రీసాదు సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది, శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు, గొలెపాటి వేంకటసుబ్బయ్య చెఱుకూరి కామేశ్వర శర్మ, పావులూరి నాగబ్రహ్మం, దీవి సాంబమూర్తి శాస్త్రులు, వాన పామల భ్రమరాచార్యులు, చిట్టావూరి నాగభూషణాచార్యులు దీనిలో ఉపన్యసించిరి. రాత్రి కంకటూ వరవీంద్రదళం వారు బుర్రకథ చెప్పారు. శ్రీ పాదూరు పాండురంగ భాగవతార్ హరికథా కాలక్షేపంచేశారు.

మూడవనాటి ఉదయం కవితాగోష్ఠి పండిత శ్రీజాస్తి వేంకటనరసయ్య అధ్యక్షతను జరిగింది. శ్రీ శ్రీరాం బ్రహ్మకవి సభను ప్రారంభించారు. శ్రీయుతులు దురుగేటి వెంకటరామాచార్యులు, చెఱుకూరి కామేశ్వరశర్మ, కోగంటి దుర్గామల్లి కొర్రునరావు, వోలేటి చిరంజీవి శర్మ, గున్నేపల్లి అక్షయలింగకవి, వంగవోలు ఆదిశేషయ్య మున్నగు కవులు పాల్గొన్నారు. పండితగోష్ఠి అనంతరం ఆధునిక కవుల చరిత్ర కృతి సమర్పణ శ్రీ కోగంటి దుర్గామల్లి కొర్రునరావు చే శ్రీ చిట్టావూరి నాగభూషణాచార్యులకు కృతి ఇవ్వబడినది. సాయంకాలం ప్రాచీన కవుల అభిభూమణ జరిగింది. ఆసభకు శ్రీ అయినంపూడి గురునాథ శర్మ అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు తిట్టా నరసింహాచార్యులు, వోలేటి చిరంజీవి శర్మకవి చెఱుకూరి కామేశ్వర శర్మ, గురిగేటి వెంకట రామాచార్యులు, కస్తెకంటి వీరభద్రాచార్యులు, జాస్తి వేంకటనరసయ్య అంధ శతావధాని కోట్ల బాలబ్రహ్మాచార్యులు, కోగంటి దుర్గామల్లి కొర్రునరావు, గున్నేపల్లి అక్షయలింగకవి, వై. కె. వరదరాజు, వంగవోలు ఆదిశేషయ్య ప్రసంగించారు. అనంతరం శ్రీ కోట్ల బాలబ్రహ్మాచార్యులు అష్టావధానం చేశారు. సభికులు, తత్వానందస్వామి జయంత్యుత్సవ సంఘం వారు కలసి కనీసం రు. 116/-లు బహూకరించారు. అనంతరం శ్రీ బొవ్వాడి హనుమంతరావు, శ్రీమతి బి. హెచ్. కనకదుర్గాచే వీణ కచేరీ చేశారుబడినది.

జయంత్యుత్సవ మహాసభ శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్షతను జరిగింది. పై కార్యక్రమములలో పాల్గొన్న పండితులకు, కవులకు, శిల్పులకు, భాగవతులకు, అధ్యక్షులు ఖద్దరుశాలువలతో చందనతాంబూలాలతో సత్కరించారు. రాత్రి శ్రీమతి పుల్లేటికుర్తి రాజేశ్వరీదేవి భాగవతారిణి హరికథా కాలక్షేపం జరిగింది. శ్రీ చిట్టావూరి నాగభూషణాచార్యులు పంచాలతో ఉత్సవాలు ముగిశాయి.

ఆస్ట్రేలియాలో బాంబు ప్రేలుళ్లు

అల్బీనా, మే 21: గతరాత్రి ఆస్ట్రేలియాలో అనేక పట్టణాలలో 41 బాంబులు ప్రేలినట్లు అధికారులకు వార్త చేరింది.

గుడివాడలో పోలీసు వసతులు

పట్టణకాంగ్రెసు అభ్యర్థన

గుడివాడ, మే 16: గుడివాడ డివిజన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులకు, ప్రముఖులకు కీలకస్థానాలు వున్నందున ఇక్కడ అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు అవసరమని పానికి పట్టణ కాంగ్రెసుసంఘం నిన్న సాయంకాలం సంఘ కార్యాలయంలో శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

గుడివాడలో గతవారంరోజులుగా అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు పదవిని, కార్యాలయాన్ని ప్రభుత్వం వారు రద్దుచేశారు. "ఈపదవిని రద్దుచేసినది లగాయతు పానికపోలీసు సిబ్బందులు బాధ్యతారహితంగా, నిరంకుశముగా వ్యవహరిస్తూ ప్రభుత్వానుయాయులకు ప్రతిష్టను భంగకరంగా వ్యవహరిస్తున్నారు. వీరిచర్యలను యీ కమిటివారు తీవ్రంగా నిరసిస్తున్నారు" అంటూ వీరి విషయంలో ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంలోనే ముఖ్యమంత్రిని, హోంమంత్రిని, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొనడానికి శ్రీయుతులు కటారి సత్యనారాయణరావు, యన్. వి. యస్. ప్రసాదరావు,

తిరుపతి విశ్వవిద్యాలయ అధ్యాపకులకు గృహవసతి

సహకార పద్ధతిని ఏర్పాటుచేయాలని పాలకవర్గం ప్రయత్నం

తిరుపతి, మే 20: లెక్చరర్, మధ్యతరగతి ఆదాయవర్గాలవారికి కేటాయించిన నిధులనుండి లభ్యమయ్యే ప్రభుత్వ సహాయంతో ఉపాధ్యాయులకు సహకార భవన నిర్మాణసంఘంను వ్యవస్థీకరించేందుకుగాను, విశ్వవిద్యాలయ ఆవరణ ప్రక్కనే 20 ఎకరాలభూమి లభ్యమవుతుందా అనే విషయాన్ని పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించుటకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేటు యిటీవల నిశ్చయించింది.

సిండికేటు సమావేశానికి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ యస్. గోవిందరాజులునాయుడు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో హిందీ ప్రచారానికి సంబంధించిన విషయాలు చూచేందుకు ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వంచేసిన ఉత్తర్వును సిండికేటు రికార్డు చేసింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హిందీ శాఖాధ్యక్షులు డా॥ వి. పి. సింగ్ సలహాసంఘ సభ్యులుగా వుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాపై విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ యం. రామానుజరావు నాయుడును శ్రీ వెంకటేశ్వరరామానాయుణరుయా అస్పత్రి సలహాసంఘం సభ్యులుగా విశ్వవిద్యాలయ సిండికేట్ నియమించింది. ఆస్పత్రి అభివృద్ధికి శ్రీ రామానుజరావు నాయుడు విశ్వవిద్యాలయ ప్రతినిధిగా సలహాఖువుటం వైద్యకళాశాలకు ఉపయోగకరంగా వుంటుందని రాష్ట్రప్రభుత్వం భావించింది.

1961-62 విద్యాసంవత్సరం నుండి నృత్య, సంగీతాలలో జరిగే అంతరకళాశాల విద్యార్థుల పోటీల నిర్వహణా నిబంధనలు తయారుచేయడానికి క్రియుతులు ఆర్. బి. రామకృష్ణంరాజు (సమావేశకర్త) మరో నలుగురితో ఒక సంఘాన్ని ఏర్పాటుచేయడానికి సిండికేటు నిశ్చయించింది. నృత్య, సంగీతాలతో పోటీలు నిర్వహించాలని శ్రీ కె. బి. నరసింహమూర్తి తీర్మానాన్ని ప్రతిపాదించారని, ఆ తీర్మానము సిండికేటుకు పంపబడిందని తెలుస్తున్నది. ప్రస్తుత అవసరందృష్ట్యా 1958 భారత వైద్యమండలి చిట్టంకు, భారత వైద్య మండలి ప్రతిపాదించిన సవరణలపట్ల శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సుముఖంగా లేదని రిజిస్ట్రారు కేంద్ర ప్రజారోగ్య మంత్రిత్వశాఖకు వ్రాసిన లేఖను సిండికేటు రికార్డు చేసింది.

కర్నూలు గవర్నమెంట్ ట్రైనింగ్ కాలేజిలో స్వల్ప కాలపు (షార్ట్ టైమ్) యం. ఇడి. కోర్సును ప్రారంభించేందుకుసుముఖంగా లేనట్లునిశ్చయించింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పెట్టిన షరతులను తీర్చడానికి, రాష్ట్ర ప్రభుత్వం, వైద్యకళాశాలకు రెక్టరు హోమీ యిచ్చినందున, కర్నూలు వైద్యకళాశాలకు అనుబంధత్వాన్ని నుంజూరు చేయడానికి మెడిసిన్, సర్జరీ, అకాడమీ సబ్జెక్టులలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించుటకు సిండికేటు తీర్మానించింది.

1961-62 నుండి కర్నూలు గవర్నమెంట్ ట్రయినింగ్ కాలేజిలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను 120 నుండి 150 కి పెంచడానికి అనుమతించబడినందున విద్యాశాఖాధికారి (డి. పి. ఐ) చేసిన విజ్ఞప్తిని సిండికేట్ పునఃపరిశీలించింది.

ఎక్కువమంది శిక్షణపొందిన ఉపాధ్యాయుల అవసరాన్ని పూర్తిగా ఎరుగుదుమని, తమ అభిప్రాయంలో అయితే ఉపాధ్యాయుల సంఖ్యవలె శిక్షణప్రమాణము ముఖ్యమని విద్యాశాఖాధికారికి తెలియజేయాలని సిండికేట్ తీర్మానించుకున్నది.

కర్నూలు ట్రయినింగ్ కాలేజీ విద్యార్థులసంఖ్య 100 లేకతుదకు 120 మించితే ట్రయినింగ్ కళాశాల ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తమ శ్రేష్ఠ తీసుకోవడం సాధ్యపడదని, ఎక్కువ ట్రయినింగ్ కళాశాలల స్థాపించడంవల్ల ఈ సమస్యను తృప్తికరంగా పరిష్కరించవచ్చని విద్యాశాఖాధికారికి తెలియజేయాలని సిండికేట్ నిశ్చయించింది. (స్వ. వి.)

వెన్న, నెయ్యి వ్యాపారం

ప్రభుత్వంచే విక్రయం పన్ను నిర్ణయం

హైదరాబాద్, మే 21: కేవలం వెన్నలేదా నెయ్యివ్యాపారం చేసే వర్తకులు మొత్తము వ్యాపారం రు 20 వేలకు మించనప్పుడు విక్రయంపన్ను చెల్లముక్రింద చెల్లించవలసిన పన్ను లేట్లను ప్రభుత్వము ఈవిధముగా నిర్ణయించారు.

వ్యాపారం రు వేలకు దాటనప్పుడు ఏమీ చెల్లించనవసరం లేదు. రు వేలకు పైన 12,500 లకు లోపు వ్యాపారానికు రు 100 లు; రు 12,500 కు పైన 20 వేలకు లోపు వ్యాపారానికు రు 150 లు పన్ను నిర్ణయించారు.

మాస్కో, మే 20: రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేటి ఉదయం ప్రముఖ భారతీయ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లాతో స్నేహపూర్వకంగా సమావేశమయ్యారని 'టాస్' పేర్కొన్నది.

రష్యా విదేశవాణిజ్యశాఖ ఉపమంత్రి కూడా వీరితో సమావేశమయ్యారు.

ఆసియా రాజ్యాధినేతల సమావేశం

జాన్సన్, అయూబ్‌ల పరిశీలన

కరాచి, మే 21: అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సెంటో, సీటో రాజ్యాల మధ్య సమైక్యతను బలపర్చడానికి తీసుకోదగ్గ చర్యలు గురించి చర్చించినట్లు తెలుపుతూ నేడు సంయుక్త ప్రకటన వెలువడింది.

ఆసియా, పసిఫిక్ ప్రాంత రాజ్యాధినేతల సమావేశం జరిపి, ఉమ్మడిగా సమస్యలను పరిష్కరించగల అవకాశాన్ని గురించి కూడా వీరు ఉభయులు చర్చించారు. ఇటీవల తమ పర్యటనలో, ఇటువంటి సమావేశానికి ఆయారాజ్యాధినేతలు సుముఖంగా ఉన్నట్లు వెల్లడి అయిందని జాన్సన్ చెప్పారట.

హామీలు యిస్తేనే అల్జీరియాలో శాంతి

జాతీయోద్యమ సంస్థ విశదీకరణ

ట్యూనిస్, మే 21: అల్జీరియా జాతీయోద్యమ సంస్థ ఎఫ్. ఎల్. ఎన్. నేడొక ప్రకటనచేస్తూ అల్జీరియా సమస్య స్వల్పమైనదీ, టెక్నికల్ అంశాలు సరిచేస్తే పరిష్కారమయ్యేదీ కాదని పేర్కొన్నది.

అల్జీరియా ప్రజలకు ఇదమిద్ధమైన హామీలు యివ్వడంవల్ల రాజకీయ ఒప్పందం కుదిరితేనే అల్జీరియా శాంతికి నోచుకోగలుగుతుందని అన్నది.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ సమాచారశాఖపై ప్రకటన చేసింది.

హిమాలయాలపైఎవరుంకన్ను వేసినా భారత్ సహించదు

చైనా ప్రమాదకర ధోరణి మనల్ని వేల్కొల్పిందని నెహ్రూ హెచ్చరిక

బొంబిలా, మే 20: "హిమాలయాలు భారతదేశ చరిత్రనూ సంస్కృతినీ ఉత్తేజపరచిన పర్వతాలు. ఈ పర్వతాలపై వక్రదృష్టి ప్రసరించే వారెవరైనా సరే భారత్ సహించదు" అని ప్రధాని నెహ్రూ నేడు హెచ్చరించారు.

సరిహద్దు ప్రాంత రోడ్లనిర్మాణంలో నియుక్తులైన ఇంజనీరింగ్ దళంలోని అధికారులనూ ఉద్యోగులనూ ఉద్దేశించి ఖోయిటం గ్రామంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ 'భారత్ యుద్ధాన్ని వాంఛించటంలేదు. యుద్ధ విధానంలో భారత్‌కు విశ్వాసంలేదు. కాని ఏ ఇతరదేశమైనా దండయాత్రకు పూనుకుంటే భారత్ ఎదురునిలచి పోరాడుతుంది' అని అన్నారు.

భారత్ చైనా సరిహద్దునుండి ఖోయటం గ్రామం 50 మైళ్ళ విమానయాన దూరంలో ఉన్నది.

అస్సాంలోని మిస్సమారీనుండి శ్రీ నెహ్రూ ఈశాన్య సరిహద్దు ప్రాంతం కామెంగ్ డివిజన్‌లోని బోందిలా కేంద్ర కార్యాలయానికి నేడువచ్చారు. అక్కడినుండి మరి ఆరుమైళ్ళు వెళ్ళి ఖోయిటం గ్రామంలో రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అధికారులనూ కార్మికులనూ కలుసుకున్నారు. ఈ ఇంజనీరింగ్ దళం టవాంగ్ మఠానికి రోడ్డు నిర్మిస్తున్నది. ఈ ప్రదేశం శ్రీ దలైలామా భారత్‌లో ప్రవేశించిన సరిహద్దు ప్రాంతానికి అతి సమీపావస్థలోఉంది.

శ్రీ నెహ్రూ ఇంజనీరింగ్ అధికారుల కార్మికులసభలో ప్రసంగిస్తూ చైనా ప్రమాదకర ధోరణివల్ల మనం హిమాలయా సరిహద్దు విషయంలో వేల్కొనటం జరిగిందనిఅన్నారు. సరిహద్దు సంరక్షించుకోవటానికి చర్చలు తీసుకోవలసి ఉంటేనీ, అందువల్ల రవాణాదారులను నిర్మించ బూనుకోవటం జరిగిందని ప్రధాని అన్నారు. ఈ రోడ్లు నిర్మాణం సత్వరం జరుగవలసి ఉండటంవల్ల నిర్మాణ బాధ్యతను సైన్యానికి అప్పచెప్పామనికూడా ఆయన అన్నారు. పర్వత ప్రాంతమూ, హిమప్రాంతమూ కొనటంవల్ల ఈ ప్రదేశాలలో పనిచేయటం చాల కష్టమని తమకు తెలుసునని ప్రధాని అన్నారు. 'ఏతే సేవలు కష్టతర కార్యక్రమాలకొరకే ఉద్దేశ్యింపబడ్డాయి. రోడ్ల నిర్మాణములో ఇప్పటికే అద్భుతంగా పని జరిగినందుకు నాకు చాల సంతోషంగా వుంది' అని ప్రధానమంత్రి అన్నారు.

'దేశరక్షణకు ఐక్యత అత్యావసరం. చిలిపి విషయాలలో గల భేదాభిప్రాయాలను విస్మరించి ప్రజలు ప్రముఖ సమస్యపై దృష్టి కేంద్రీకరించారు. సైన్యం ఐక్యతకు మంచి హామీగా నిలచినందుకు నాకు ఆనందంగా వుంది. ప్రజలు వారి ఆదర్శాన్ని పాటిస్తారని ఆశిస్తాను' అని ప్రధాని అన్నారు.

సరిహద్దురోడ్ల సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ కె. ఎస్. దూబే ఇంతకు ముందు ప్రధానికి స్వాగతం చెప్తూ 'సుస్కేర్' సరిహద్దురోడ్డు ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాగలదని హామీ ఇచ్చారు.

సంస్కృతంలో స్నాతక ఉత్సవాలు

కాశీ విశ్వవిద్యాలయాధికారుల నిర్ణయాలు

వారణాసి, మే 20: కాశీ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ కార్యకలాపాలు వచ్చే సంవత్సరం నుండి సంస్కృతంలోనే నిర్వహిస్తారు. విశ్వవిద్యాలయం కార్యవర్గం నిర్ణయాన్ని పారం డిప్లొమాలు (సర్టిఫికేట్లు) ఇంగ్లీషులోను సంస్కృతంలోను వ్రాస్తారు.

విశ్వవిద్యాలయ స్థాపకులు పండిత మదనమోహన మాలవీయ శతజయంత్యుత్సవాలు వచ్చే నవంబర్ లో జరుగుతవి. ఆ సందర్భంగా శ్రీ మాలవ్య స్మారకార్థమై వివిధ మతాల అధ్యయనశాఖ (కంపెరేటివ్ రిలిజన్)లో మాలవీయ పీఠాన్ని ఏర్పాటు చేసేందుకు విశ్వవిద్యాలయ కార్యవర్గం నిశ్చయించింది.

ఆల్జీరియాలో తిరిగి యుద్ధం ప్రజ్వలన

ఫ్రెంచి స్థావరాలపై జాతీయవాదుల దాడి

టౌజ్జా, మొరాక్కో, మే 21: ఇక్కడికి 25 కిలోమీటర్లు ఉత్తరంగా ఫ్రెంచి స్థావరాలపై దాడిచేసినందున ఇవాళ ఉదయం ఫ్రెంచి సైనిక దళాలు అల్జీరియా విప్లవ సైన్యముతో యుద్ధానికి దిగినట్లు తెలిసింది.

విప్లవకారుల రైఫిళ్లు హల్చల్ ఆయుధాలను వాడినట్లు, దానికి ఫ్రెంచివారు మరఫిరంగులతో జవాబు ఇచ్చినట్లు కనిపిస్తుంది.

యుద్ధం ఇంకా సాగుతున్నది.

ఓరాన్‌లో ప్రదర్శనలు

ఓరాన్, అల్జీరియా, మే 21: నిన్న రాత్రి ఇవాళ ఉదయం ఇక్కడి యువకులు బృందాలుగాచేరి "అల్జీరియా ఫ్రెంచివారిది" అంటూ నినాదాలు చేస్తూ ఫ్రెంచి రక్షణ దళాలపై రాళ్ళు విసరివేశారు.

పోలీసులు బాష్పవాయువును ఉపయోగించి రాళ్ళను మరల ప్రదర్శకులపై విసిరారు. తిత్చిలితముగా ప్రదర్శకులలో చాలామందికి గాయాలు తగిలాయి.

'పెద్ద పత్రికాసంస్థల విలీనం చిన్న పత్రికలకు దెబ్బ'

వర్కింగ్‌జర్నలిస్టుల మహాసభలో అధ్యక్షుడు శ్రీ పోతన్ జోసెఫ్ హెచ్చరిక

త్రివేంద్రం, మే 20: జర్నలిస్టులకు, వారి ఉద్యోగపరిస్థితుల విషయంలో పత్రికల యజమానులు న్యాయం చేకూర్చాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై నేడు విజ్ఞప్తి చేశారు.

భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య 9వ వార్షిక సమావేశ ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ "పత్రికల యజమానులు వారి ఉద్యోగులకు న్యాయంచేయకపోతే, వారికి న్యాయం జరిగేట్లు ప్రజలు చూస్తారు. పత్రికా పరిశ్రమలో యజమానులు ఉద్యోగులమధ్య సంబంధాలు చెడిపినట్లు వినటం బాధాకరంగా వుంది. ఈ పరిశ్రమలో ఉభయవర్గాలమధ్య స్నేహ సద్భావాలుండాలి. తమ సంపదకు సంబంధించినంతవరకు ధనికులు తాము ప్రజల ధర్మకర్తల (ట్రస్టీలు)మని తెలుసుకోవాలి. ఇలా తెలుసుకోవడం జరుగకపోతే సామ్యవాద సమాజమంటూమాట్లాడంలోఅర్థంలేదు. ఉద్యోగులుకూడా తమ కోరికలు వెల్లడించేప్పుడు యజమాని (తీరంపెంచే) శక్తిని పరిగణించాలి. పత్రికా విలేఖరులు వారిపనికుండే ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. ఈ రాష్ట్ర విషయాలను పత్రికా విలేఖరులు ఈ సందర్భంగా తెలుసుకుంటే మాకు చాలా సహాయపడిన వారవుతారు.

జర్నలిజంలో ఉన్నతనైతిక ప్రమాణాలు లేకపోతే మేలుకంటే కీడు ఎక్కువ జరుగుతుంది. పత్రికా పరిశ్రమలో ప్రవేశించే వారికి శిక్షణా వసతులు కల్పించే విషయము దేశంలోని విద్యావేత్తలు, విశ్వవిద్యాలయాలు చూడవలసి వుంది" అని శ్రీ పట్టంథాను పిళ్ళై అన్నారు.

దేశంలోని అన్నిప్రాంతాలనుండి 200 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, మంత్రులు, యితర ప్రముఖులుకూడా హాజరయ్యారు. గవర్నర్ సమావేశానికి రావందున, ఆయనప్రారంభోపన్యాసాన్ని చదివారు. అంతర్జాతీయ జర్నలిస్టుల వ్యవస్థ ఉపాధ్యక్షుడు శ్రీ మైకేల్ హాఫ్‌మాన్ తమ వ్యవస్థ సౌభ్రాతృత్వ అభినందనల సందేశాలు.

భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పోతన్ జోసెఫ్ తమ అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు:

"ఒకే పత్రికా యజమాని దేశంలో పలుచోట్ల పత్రికాసంస్థలు నడపటంవల్ల కలుగగల పరిణామాలపై భారత ప్రభుత్వం ఉన్నతాధికార విచారణ జరిపితే, దాన్ని తప్పకుండా ఎదురాడు. దోషం కాకూడదు. ఇంగ్లండ్‌లో కొన్ని పత్రికలను ఒకటిగా కలుపడం జరుగగానే, ఉద్యోగం కోల్పోయిన వారి రక్షణ, పత్రికా పరిశ్రమ ఆర్థిక పరిస్థితులను పరిశీలించేందుకు ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ రకరు సభ్యులతో సంఘాన్ని నియమించారు. ఇంగ్లండ్‌లోని పత్రికా పరిశ్రమ పరిస్థితులే మన దేశంలోకూడా కన్పడుతున్నవి గనుక పైన చెప్పినట్లు కేంద్రప్రభుత్వం ఉన్నతాధికార విచారణ జరిపితే తప్పకూడదు.

ఇటీవల వార్తా సంస్థలు ఒకదానితో ఒకటి కలుస్తున్న ధోరణి గమనార్హము. ఇందువల్ల చిన్నచిన్న పత్రికలు అంతరిస్తున్నవి. పత్రికా పరిశ్రమలో యిటీవల అకస్మాత్తుగా పోటీ ఏర్పడింది. తత్కాలానికియిప్పటి జర్నలిస్టులను ఆకర్షించినా, చిన్న పత్రికా సంస్థలు అంతరించిన తరువాత, ఈ పెద్ద పత్రికల యజమానులు జర్నలిస్టులపై తమ అధికారాధిక్యాలను చలాయించే నితిలో వుంటారు. గనుక భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య జాగరూకతతో వుండాలి.

పార్లమెంటులో సభ్యులు తమ హక్కులకు భంగకరంగా పత్రికల వార్తలువ్రాయంటూ చేసే (ఉదహరణకు యిటీవలి 'బ్లిట్జ్' కేసు) ఫిర్యాదులను పత్రికా వ్యవహారాల మండలికి (ప్రెస్ కౌన్సిల్) పంపాలి. వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య సభ్యులే ఈ మండలిలో వుండటం మంచిది.

మంచిజీతము, సర్వీసు నిబంధనల కోసం జర్నలిస్టులు యజమానులతో నేరుగా వ్యవహరించడంవల్ల శీఘ్ర సత్ఫలితాలు కల్గుతాయని కొందరు భావించారు. మనచిత్తిలో విశ్వాసము, ఐకమత్యముఉంటే కష్టమైనా చట్టంను ఆశ్రయించడం మంచిది.

ప్రధాని శ్రీ నెహ్రూయే ప్రతిపాదించిన ప్రెస్ కమీషన్ నివేదికను పార్లమెంటు పూర్తిగా అంగీకరించింది. ప్రెస్ కమీషన్ సిఫార్సులు అమలు జరిపితే మనము కృతజ్ఞతా తెల్పుకోవడం తప్పితే మరేమీ కోరదిలేదు. పత్రికా సంస్థ లాభంలో మూడోవంతు ఉద్యోగులకు బోనస్‌గా పంచిపెట్టాలని ప్రెస్ కమీషన్ సిఫార్సు చేసింది. ఈ సూత్రం న్యాయంగా అమలు జరుపబడిందా. అని కార్మికశాఖ మంత్రిని అడిగే హక్కు మనకుంది.

"ప్రజలు కుల, మత, జాతివిభేదాలు మరచిపోయ్యేందుకు అవసరమైన జ్ఞానాన్ని పత్రికావిలేఖరులు ప్రజల్లో వ్యాపింపజేయాలి. సాధ్యమైనంత త్వరలో ఈ విభేదాలను నిర్మూలించాలి. జర్నలిస్టులుసదా దేశశ్రేయస్సును మనసులో పెట్టుకొని, జాతిమతవర్గాల పక్షాలు అవలంబించరాదు." అని శ్రీ పి. థానుపిళ్ళై ఉద్బోధించారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, కేంద్రమంత్రి డా॥ కేస్కర్, శ్రీ రాజగోపాలాచారి ప్రభృతులు సందేశాలు పంపారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాదు, మే 20: ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మే 27-వ తేదీన కాగులూ మెదకు జిల్లా, నరసాపూర్ వెడతారు. ఆరోజున దౌలతాబాదులో ఉదయం 10-30 నుండి 11-30 వరకు పౌరులను కలుసుకుంటారు. ఆతరువాత కార్యకర్తలు సమావేశంలో ఉపన్యసిస్తారు. సా 5-30 లకు దౌలతాబాద్ పూర్వవిస్తరణ బ్లాకును ప్రారంభిస్తారు. ఆతరువాత గాంధీపార్కుకు ప్రారంభోత్సవంచేసి రాత్రి 8-30 లకు తిరిగివస్తారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు 28-వ తేదీన విమానంలో బెంగుళూర్ వెడతారు. అల్పసంఖ్యాక భాషావర్గాల రక్షణ అమలుకు సంబంధించిన దక్షిణ మండలితాలూకు స్థాయీసంఘం సమావేశములో పాల్గొని 25-వ తేదీన తిరిగి వస్తారు.

ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి 27-వ తేదీన దౌలతాబాద్ వెళ్ళి బ్లాక్ ప్రారంభోత్సవమునకు అధ్యక్షతవహిస్తారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మే 31-న విమానములో ఢిల్లీ వెడతారు. ప్రణాళికసంఘ సభ్యులను, కేంద్రమంత్రులను కలుసుకొని జూన్ 8-వ తేదీకి తిరిగివస్తారు.

ఏథెన్స్‌లో లిండన్ జాన్సన్

ఏథెన్స్, మే 21: అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ తూర్పు ఆసియాలో పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వెడుతూ విమానంలో నేడిక్కడకు వచ్చారు.

శ్రీ జాన్సన్ ఈ రాత్రికి ఇక్కడ విశ్రాంతి తీసుకొని రేపు రోమ్‌కు బయలుదేరి వెడతారు.

ఆలబామాకు సాయుధ బలాలు

అటార్నీ జనరల్ ప్రకటన

వాషింగ్టన్, మే 21: పైన్యానికి చెందని సాయుధబలాలను అమెరికా ప్రభుత్వం, అలబామా రాష్ట్రంలో శాంతి భద్రతలను పునః స్థాపించడంకోసం పంపుతోంది. ఈ విషయం కెనెడీ సోదరుడైన అటార్నీ జనరల్ రాబర్ట్ కెనెడీ నిన్నరాత్రి ప్రకటించారు. భద్రతా దళాలకు చెందినవారిని పంపుతున్నానని, ఆదివారం మధ్యాహ్నానికల్లా వారు అక్కడికి చేరుకోగలరని ఆయన అన్నారు.

వాషింగ్టన్ నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి 400 మంది సాయుధభటులు అలబామాకు వెడతారు.

అక్కడి కొట్లాటలలో జాతి విద్వేష సంస్థల ప్రమేయం ఎంతఉన్నదీ, కేంద్ర రహస్య పరిశోధకశాఖ వారు దర్యాప్తు చేస్తారు.

కాశీలో ఋగ్వేద సంహితహోమం

శ్రీ రామచంద్రాచార్యకు "శ్రుతిశాస్త్ర రత్నాకర" బిరుదప్రదానం

కాశీ, మే 21: తిరుపతి రాఘవేంద్ర యాత్రాస్పెషల్‌కు చెందిన శ్రీ కె. పాండురంగారావు ఇక్కడ శ్రీ గోపాలాచార్య నివాసభవనం "మధ్వాశ్రమం"లో ఋగ్వేద సంహిత హోమం ఈనెల నాలుగునుంచి పదవ లేదీవరకు నిర్వహించారు. చతుర్వేద రామచంద్రాచార్య, (మైసూరు సంస్కృతకళాశాల మీమాంసాచార్యులు) చతుర్వేది నారాయణాచార్య (మద్రాసు) దక్షిణాదినుంచి వచ్చిన ఆరుగురు విద్వాంసులతో కలిసి ఈ "హోమం" నిర్వహించారు.

ఈ సందర్భంలోనే మతి సమస్యలపై చర్చలు, ప్రసంగాలు జరిగాయి. కాశీ పండిత సభ మహావిద్వాన్లు పెక్కుమంది హాజరైనారు. శ్రీ రామచంద్రాచార్య మహావిద్వత్తకు చిహ్నంగా "శ్రుతిశాస్త్రరత్నాకర" అనే బిరుదును కాశీపండితి సభివారు ఆయనకు బహూకరించారు. పదవలేదీన పూర్ణాహుతి, బ్రాహ్మణపూజ, సమారాధనతో ఈ హోమం సమాప్తమైంది.

బెంగుళూరు, మే 20: ఢిల్లీ టైఎటెక్షన్‌లో పోటీచేయటం "పొరపాటు" అని తమపార్టీ భావించిందని స్వతంత్ర పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

సిగారం హత్య కేసులో ముద్దాయిల విడుదల

—హైకోర్టు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచి న్యాయమూర్తులు శ్రీ చంద్రశేఖరశాస్త్రి, శ్రీ పట్టాభిరామన్ శుక్రవారంనాడు సింగారం హత్యకేసులో ముద్దాయిలు దాఖలు చేసిన అప్పీళ్ళను అనుమతిస్తూ, కొందరి ముద్దాయిల విడుదలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అప్పీలును రద్దుచేశారు. ఈ కేసును మొదట మహబూబ్‌నగర్ సెషన్స్‌జడ్జి విచారణ జరిపి ముద్దాయిలకు శిక్షలు విధించారు.

ఈ కేసులో మొత్తం ఎనిమిదిమంది నేరస్థులున్నారు. వాళ్ళపేర్లు: నర్సిరెడ్డి, బసిరెడ్డి, వెంకటరెడ్డి, శామన్న, కె. నర్సప్ప, కృష్ణారావు, నరసప్ప, కొటాలప్ప, ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం హత్య చేయబడిన కూర్మారెడ్డికి, అతని తిమ్మడు, ఈ కేసులో మొదటి ముద్దాయి అయిన నర్సిరెడ్డికి మధ్య ఏవో కొన్ని భూముల తగాదాలు వున్నాయి. అందువలనపోలీసులు సెక్షన్ 107 కింద ముద్దాయిలపైన తిరిగిరులపైన నిఘావుంచారు. దాంతో ముద్దాయిలు కూర్మారెడ్డిపై పగబట్టి, అతనిని హత్య చేయుటకు కుట్రపన్నారు. 1960 అక్టోబరు 19 వ తేదీ ఉదయం కూర్మారెడ్డి తన నాకరు మారప్పతో నారాయణపేట నుంచి తన గ్రామమైన సింగారమునకు వస్తూండగా, ముద్దాయిలందరూ పొంచి వుండి హఠాత్తుగా వారిని కర్రలతోను రాళ్ళతోను ఎదుర్కొన్నారు. కూర్మారెడ్డి క్రిందపడగానే, 8 వ ముద్దాయి కత్తితో అతని కుత్తుకను కోసివేశాడు. కూర్మారెడ్డి వెంటనే చనిపోయాడు. ఈ సంఘటన మారప్ప మాత్రమేగాక మరి యిద్దరు గ్రామస్థులుకూడా చూసినట్లు చెప్పబడుతోంది. మారప్పకు గాయాలు తగిలాయి.

పోలీసులు పరిశోధన జరిపి, గ్రామ పంచాయితీ అధ్యక్షుడు వెంకటరెడ్డితో సహా ఎనిమిదిమంది ముద్దాయిలపై ఛార్జిషీటు దాఖలు చేశారు.

ముద్దాయిలు తమపైవచ్చిన ఆరోపణలను తిరస్కరిస్తూ, గ్రామకక్షుల వల్ల, ఎన్నికల విరోధాలవల్ల ఈ కేసు తమకు వ్యతిరేకంగా అల్లబడిందని వాదించారు.

మహబూబ్‌నగర్ సెషన్స్‌జడ్జి ఈ కేసులో మొత్తం 22 మంది సాక్షులను విచారించారు. మూడవముద్దాయిని (పంచాయతీ అధ్యక్షుడు) నిర్దోషిగా విడుదల చేశారు. నాలుగవ, అయిదవ, ఆరవ ముద్దాయిలనుకూడా విడుదల చేశారు. ఒకటవ, ఏడవ, ఎనిమిదవ ముద్దాయిలను దోషులుగా నిర్ణయించి ఒకటవ, ఏడవ ముద్దాయిలకు యావజ్జీవఖైదు, రెండవ ముద్దాయికి విధించిన రెండు నెలల జైలుశిక్ష రద్దుచేసి, వారిని వెంటనే విడుదల చేయాలని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

క్రీయుతులు అడవి రామారావు, ఎన్. ఎమ్. శాస్త్రి, ఎ. ఎస్. ఆర్. పంతులు, అబ్దుల్ వహీద్ ముద్దాయిల తరఫున వాదించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. చిన్నప్పరెడ్డి ప్రభుత్వం తరఫున వాదించారు.

ఉద్యోగుల కోర్కెల తీర్పుటానికి సమష్టి సంఘాల ఏర్పాటు

రైల్వే సిబ్బంది నాయకులతో నందా చర్చ

న్యూఢిల్లీ, మే 20: ప్రభుత్వ ఉద్యోగులు, పరిపాలన మధ్య సంబంధాలను ఒక తీరుకు తెచ్చుటకు సంబంధించిన ప్రతిపాదనను గూర్చి కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా ఇవాళ రైల్వేపనివారి నాయకులతో చర్చించారు.

పని నిబంధనలు, సంక్షేమం, సమర్థత, పని పాటవములకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వము, ఉద్యోగుల మధ్య సంప్రదింపులకుగాను కేంద్రంలోను డిపార్టుమెంటు, తదితర స్థాయిలలోను సమష్టిసంఘాల ఏర్పాటు ఈ ప్రతిపాదనలో చేరి వుంది. నిర్బంధ మధ్యవర్తిత్వమునకు సంబంధించిన పథకము కూడా ఈ ప్రతిపాదనలో వుంది. ఈ పథకము క్రింద ఒక స్వతంత్ర వ్యక్తి అధ్యక్షుడుగా ఒక మండలిని ఏర్పాటుచేస్తారు.

ఈ పథకము వివరాలను శ్రీ నందా రైల్వే ఉద్యోగుల ప్రతినిధులకు వివరించారు. సమష్టి సంప్రదింపుకు, నిర్బంధ మధ్యవర్తిత్వమునకు ఏర్పాటు చేయడంతో ఉద్యోగులు సమ్మె చేయవలసిన అవసరం రాదని శ్రీ నందా చెప్పినట్లు తెలుస్తున్నది. మధ్యవర్తిత్వమునకు అవకాశము కల్పించినప్పుడు సమ్మె అనవసరం అని కూడా భావించబడింది.

ఏకపక్షముగా చర్య తీసుకొనకుండా ప్రభుత్వాన్ని నిరోధించనటమే ఈ మార్పుల అంతరార్థమని శ్రీ నందా చెప్పినట్లు తెలుస్తోంది.

శ్రీ నందా ఇంతకు పూర్వము తింతిప్పాలాఉద్యోగులు మరికొందరు రైల్వే పనివారి ప్రతినిధులను కలుసుకున్నారు.

గెగారిన్ రాకెట్ శక్తి

వెయ్యి వైకౌంట్ విమానాల పటిమతో సమమట

న్యూఢిల్లీ, మే 20: తొలి రోదసీ విజేత మేజర్ యురి గెగారిన్‌ను విశ్వాంతరాళంలోకి తీసుకొని వెళ్ళిన రాకెట్ యొక్క అంచెలన్నింటి శక్తి వెయ్యి వైకౌంట్ విమానాలశక్తితో సమానమని ఇక్కడి సోవియెట్ రాయబారి కార్యాలయ సాంస్కృతిక వ్యవహారాలశాఖ ప్రథమ కార్యదర్శి శ్రీ వి. పి. సకోవిచ్ నేడు వెల్లడించారు.

గెగారిన్‌కు యిచ్చిన వీరోచిత స్వాగతంపై తీసిన చిత్రం రాయబార కార్యాలయంలో ప్రదర్శించబడింది. ఆ సందర్భంలో శ్రీ సకోవిచ్ మాట్లాడుతూ రోదసీ యాత్రకు వినియోగించిన రాకెట్లన్నింటి శక్తికంటే అశ్వశక్తితో సమమన్నారు. గెగారిన్ అమితి ప్రశాంతితో దృఢచిత్తంతో విధి నిర్వహణ చేశారని కొనియా

బందరు రేవు అభివృద్ధి

5వ లక్షలు కేటాయించాలని పురపాలక సంఘం అభ్యర్థన

బందరు: మే 19: బందరురేవు అభివృద్ధికొరకు 5వ లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బందరు పురపాలక సంఘం మొన్న సాయంత్రం జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ పన్నాల కేశుగోపాలరావు అధ్యక్షత వహించారు.

కోడవ్యాధి-దోమల నిర్మూలన పథకం క్రింద ఆయ్యేఖర్చులో 2/3 వంతు భరించేస్థితిలో ప్రస్తుతం పురపాలక సంఘాలు లేవందున, ఈ పథకాల అమలుకు ఆయ్యేఖర్చు పూర్తిగా ప్రభుత్వం విరాళం రూపేణా యిచ్చేందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వును సవరించవలసిందిగా అర్థిస్తూ, యితర పట్టణాల్లోని పురపాలక సంఘాలుకూడా యిదేమాదిరి అభ్యర్థనలు పంపవలసిందిగా సూచిస్తూ తీర్మానించారు.

1961 ఏప్రిల్ 1వ తేదినుంచి దీపాలపన్ను అర్థశాతం వసూలుకు ఆమోదం తెలిపారు.

పురపాలక సంఘానికి చెందినగోడ్లను హైవేసువారికి అప్పగించాలన్న తీర్మానాన్ని సభవారు నిరాకరించారు.

రు 120 లు పన్ను చెల్లించే వారికి పంపులు మంజూరు చేయుటకు కార్యనిర్వహకుడు అధికారం యిచ్చారు. (లోగడ ఈ అధికారం కౌన్సిలు వారికిఉండేది)

కంటోన్మెంటు రోడ్డు మూర్జీనులో ఉన్న కొట్లను తొలగింపుచేసి ఆంధ్రా సెంట్రిఫీక్ కంపెనీ ఆవరణ సమీపంలోని స్థలము చూపించవలసినదిగా జిల్లా కలెక్టరుకు చేసిన ఉత్తర్వును గురించి చర్చించి, శాశ్వతంగా పైస్థలంలో పుంచుకొనుటకు హక్కును వేలము చేయాలని కమీషనరుకు అధికారమిస్తూ తీర్మానించారు.

సమావేశం ప్రారంభంలో కమీషనరు శ్రీ యస్. యం. ఖుర్షా పోలియోనుండు సంపకం గురించి వివరించి ఈ విషయంలో సహకరించిన సిబ్బందిని డాక్టర్లను అభినందించారు.

దక్షిణాఫ్రికాలో సభలనిషేధం

శేక్‌టాన్, మే 19: దక్షిణాఫ్రికా, నైఋతి ఆఫ్రికా ప్రాంతాలలో నేటి నుండి జూన్ 26 వ తేదీవరకు అన్ని కళాశాలలూ కళాశాలేతర నిషేధిస్తూ అధికారయుతంగా నేడు ఉత్తరువు జారీ చేశారు.

కమ్యూనిజాన్ని అణచివేసే చట్టం క్రింద సమావేశాలను నిషేధించారు. ఉత్తరువును ఉల్లంఘిస్తే, 200 పౌండ్ల జరిమానాలేక ఒక సంవత్సరం జైలు శిక్ష పడుతుంది.

మరసంబంధమయిన సభలు, న్యాయ సమ్మతమయిన వ్యాణిజ్య సమావేశాలు, నాటక, సినిమా ప్రదర్శనలు జరుపుకోవచ్చు.

శ్రీ జాన్సన్ దంపతుల తాజ్ సందర్శనం

ఆగ్రా, మే 20: అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ దంపతులు నిన్న సడిమధ్యాహ్నపు వేళ తాజ్ మహల్‌ను సందర్శించారు. సూర్యకాంతిలో తళతళ లాడుతున్న తాజ్ ముఖద్వారంవద్ద వారిద్దరూ కొన్ని నిమిషాలు నిలబడి ఆ సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదించారు. ఈచరిత్ర ప్రసిద్ధమైన కట్టడం అత్యద్భుతంగా వున్నదని వారిరువురూ ప్రశంసించారు.

రాజమండ్రిలో రాష్ట్ర కమ్యూనిస్టు మహాసభలు

రాజమండ్రి, మే 15: తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షతన జరిగినట్లు, సుమారు ఒక వందమంది ప్రతినిధులు జిల్లా అంతటినుంచీ హాజరయినట్లు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ తెల్పారు. జూన్ 8 నుండి 11 వరకూ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలు రాజమండ్రిలో జరుపుటకు తోడ్పడవలసిందిగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సభలను జయప్రదంగా నిర్వహించుటకు సహకరించవలసిందిగా అభ్యర్థించారు.

బందరు, మే 19: డాక్టర్ తంగిరాల వెంకట నారాయణశాస్త్రి ఎం.ఎ. పి. హెచ్. డి. గి. సమ్మానించడానికి ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మొదలి శివకామయ్య అధ్యక్షతన సమ్మానసంఘం ఏర్పడింది. ఈ నెల 26 వ తేదీ సాయంకాలం బందరు టౌనుహాలులో జరిగే ఈ సమావేశానికి కృష్ణాజిల్లా కలక్టరు డాక్టర్ రామ్. కె. జేకా అధ్యక్షత వహిస్తారు.

Printed and Published for Nage Eswara Rao Estates (Private) Ltd., by S. Ramakrishna at the Andhra Patrika Press, 247 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambha Prasad. Phone Madras 344 & 21747, Hyderabad 5703.

భారతి ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మాస్కోకు పయనంఅయివెళ్లారు. ఆయనతోపాటు అదేవిమానంలో భారతి కళాకేంద్ర నాట్యబృందంకూడా మాస్కోకు బయలుదేరి వెళ్లింది.

'మలినాన్ని తొలగిస్తేగాని కాంగ్రెసుకు మోక్షంలేదు'

నూజివీడు యువజన కాంగ్రెస్ మహాసభలో బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

నూజివీడు, మే 18: కాంగ్రెసు సంస్థలో కొంత మలినం చేరిందని, దానిని తీసివేస్తేగాని సంస్థ బాగుపడదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నూజివీడు తాలూకా, పట్టణ యువజన కాంగ్రెసు చివరి రోజు మహాసభలో చెప్పారు. కాంగ్రెసు సంస్థ వ్యక్తులపై ఆధారపడలేదని, కాంగ్రెసుకోసం త్యాగం చేసినవారు, శక్తికలవారు వున్నారని, అలాంటివారే కాంగ్రెసుకు కావాలని, ఎవ్వరు తప్పులుచేసే వారు దెబ్బతినిపోగలరని, సామాన్య ప్రజలకు సేవచేసేది కాంగ్రెసు ఒక్కటేనని, ఆ సంస్థను యువకులు బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు రాగానే బ్రహ్మాండంగా ఊరేగించారు. తిర్వాతి చంద్రయ్య నగరి లో బహిరంగ సభ జరిగింది. వేదికపై శ్రీయుతులు చల్లపల్లి రాజా, యార్లగడ్డ శివరామప్రసాద్, అల్లూరి బాబినీడు, వేములకూర్మయ్య, ఆర్. అచ్యుతరామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, యం. ఆర్. అప్పారావు, టి. లక్ష్మీనరసయ్య, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీమతి కమల మహారి ఆశీనులయ్యారు.

ముందుగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు నాయకులకు స్వాగతం చెప్పారు. కావమండలి సభ్యులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభను ప్రారంభిస్తూ కమ్యూనిస్టు కిరాతక దుర్యలకు గురి అయిన కాంగ్రెసు కార్యకర్త శ్రీ చంద్రయ్య పేరిట ఈ మహాసభకు చంద్రయ్యనగర్ అని నామకరణం చేసినందుకు యువజన కాంగ్రెసువారిని అభినందించారు. కాంగ్రెసుసంస్థ లక్ష్యాలను యువజనులు ప్రజలకు వివరించాలని సలహా యిచ్చారు.

తర్వాత ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ నూజివీడు పట్టణవాసులకు అగ్నిప్రమాదంలో ఇచ్చిన రుణాలను వాయిదా వేయడానికి సహకరిస్తామని హామీనం చేశారు. యువజనులు నిర్మాణ కార్యక్రమాలు కొనసాగిస్తూ కాంగ్రెసుసంస్థను పటిష్టం చేయాలన్నారు. మన సత్తాలలో, దృక్పథాలలో మార్పురావాలని, కొత్తపద్ధతులో ఉమ్మడి మార్గాలలో యోచనలుచేస్తు ప్రజలను లేతన్యవంతులుగా చేయాలన్నారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు అందరికీ అభివందనాలు చెప్పారు.

నూజివీడు తాలూకా, పట్టణ యువజన కాంగ్రెసు మహాధిపతులు ఈరోజుతో సమాప్తమైనాయి.

ఈ రోజు సాయంకాలం ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తాలూకా కాంగ్రెసు కార్యాలయానికి వచ్చారు. తాలూకాలో పంటలస్థితిని గురించి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. లక్ష్మయ్య, నూజివీడు పట్టణ అగ్నిబాధితుల సమస్యలనుగూర్చి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. గోపాలస్వామి మంత్రికి విజ్ఞప్తులు చేశారు.

శ్రీ ఎ. సి. ప్రసంగం

17 వ తేదీ సాయంకాలం విక్టోరియా హాలులో ఏర్పాటుచేసిన రాజకీయ పాఠశాలకు మాజీమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రయువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. రాధాకృష్ణారెడ్డి మూడురోజులు దీని తత్వాధ్యాపకులుగా వున్నారు. శ్రీ వేములకూర్మయ్య ప్రభృతులు ఉపన్యసించారు.

రాత్రికి చంద్రయ్యనగర్ లో జరిగిన బహిరంగసభలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అధికారులలోను, అధికారులలోను లంచగొండితనం పెరిగిపోయిందని, నిజాయితీగల కాసవ సభ్యులను ఎన్నుకున్నప్పుడు ఈ లంచగొండితనం పోతుందన్నారు. సహకార సేద్యాన్ని గురించి వ్రస్తావిస్తూ భారతదేశానికి సహకార వ్యవసాయం పనికి రాదని, ప్రజాస్వామ్యంగల భారతిలో అది విజయం పొందదని, నియంతృత్వ దేశాల్లోనే అది పనిచేయగలదని అన్నారు. కేంద్రం మనలను చిన్న చూపు చూస్తున్నదన్నారు. సహకార సంఘాల గురించి మాట్లాడుతూ "ఇవి సహకార సంఘాలనే పేరుకుమాత్రమే గాని, వాటి పని తీరు చూస్తే ఇవి అసహకార సంఘాలుగా వున్నాయి" అని వివర్శించారు. ఎన్నికలోటుపాట్లు వున్నా, పార్టీవిభేదాలు వ్యక్తిగతద్వేషాలు వున్నా ప్రజలంతా కలిసి కాంగ్రెసుసంస్థను బలపరచాలని కోరారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అప్పారావు స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ యం. సుబ్బారావు యువజన కాంగ్రెసు నివేదికను చదివారు. శ్రీ పలగాని గోపాలస్వామి వందన సమర్పణతో సభ ముగిసింది. రాత్రి వైజానిక ప్రదర్శనాలు జరిగాయి.

తటస్థరాజ్యాల మహాసభ

జూన్ 5న ప్రాథమిక సమావేశం

న్యూఢిల్లీ, మే 20: అధ్యక్షుడు నాస్సర్, మార్షల్ టిటోలు సంకల్పించిన తటస్థరాజ్యాధిపతుల మహాసభ తాలూకు ప్రాథమిక సమావేశము జూన్ 5 వ తేదీన కైరోలో జరుగుతుంది.

విదేశీవ్యవహారాల మంత్రిత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నాయకత్వమునవెళ్ళే భారతీయ ప్రతినిధివర్గములో జాయంటు కార్యదర్శి శ్రీ వి. హెచ్. కోయిల్‌హో కూడా వుంటారు.

తటస్థరాజ్యాల మహాసభ జరగటం మంచిదని భావిస్తున్నప్పటికీ బర్మా ప్రస్తుతానికి హాజరు కాదలచినట్లు నేడు రంగూన్‌లో వెల్లడించ బడింది.

జూన్ 5 వ తేదీన సన్నాహ సంఘం సమావేశానంతరం మహాసభలోపాల్గొనే విషయమై బర్మా నిర్ణయానికి రాగలదు. సన్నాహ సంఘం సమావేశానికి హాజరు కావలసిందిగా కైరోలోని తమ రాయబారికి బర్మా ఆదేశము పంపింది.

ఆరబ్‌రిపబ్లిక్ యూగోస్లేవియా, ఇండోనీషియా రాయబారులు రంగూన్‌లో ఈ మహాసభ సందర్భమున బర్మా తాత్కాలిక విదేశీ వ్యవహారాల మంత్రిని కలుసుకున్నారు.

కార్మికులకు విశ్రాంతి వసతులు

విజయవాడలో ఏర్పాటుకు భారత్ సేవక్ సమాజ్ కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 17: విజయవాడలో కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు వసతి సౌకర్యం కలుగచేయాలని భారతి సేవక్ సమాజ్ ఉత్తర ఆంధ్రప్రదేశ్ బోర్డు తీర్మానించింది. ఈ జిల్లా గన్నవరం బ్లాక్‌లో లోకకార్యక్షేత్రాన్ని ప్రారంభించడానికికూడా నిశ్చయించారు.

ప్రదేశ్ కన్వీనరు శ్రీ కొడాలి వెంకటరత్నం అధ్యక్షతన యీ బోర్డుప్రథమ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. సభ్యులు శ్రీయుతులు చింతలపాటి వరప్రసాదరావు, రాజా, కలపాల సూర్యప్రకాశరావు, మండలి వెంకటకృష్ణారావు, కొత్తూరు రామకృష్ణ, జి. హనుమంతరావు, శ్రీమతి మనోహరం హాజరయ్యారు. కాసవ సభ్యుడు పేటబాపయ్య, శ్రీ డి. సత్యనారాయణ, నాగులాపల్లి భాస్కరరావు, ఎ. పూరి చంద్రరావు ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ కుడికాల్వకు సంబంధించిన బండారుపల్లి కాల్వ త్రవ్వకం పనిని ప్రారంభించినందుకు కన్వీనరును అభినందిస్తూ, ఇందుకు తోడ్పడి ప్రయోజనములు పొందవలసినదిగా ఆయాప్రాంతం ప్రజలను కోరుతూ తీర్మానం చేశారు.

బాలల విహారయాత్ర

భారత్ సేవక్ సమాజ్ సర్కారు జిల్లాలశాఖ యాజమాన్యాన విశాఖలోని విద్యార్థులు నిన్న యిక్కడనుండి "బాలల విహారయాత్ర"కు విశాఖపట్నం బయలుదేరివెళ్ళారు. ఈ పథకంలో ఆంధ్రవిశ్వవిద్యాలయ భవనాలలో సమాజ్ శాఖవారు మూడు వారాలపాటు యీ శిబిరాన్ని నడుపుతున్నారు. వల్లిన విద్యార్థులు 15 సంవత్సరాల వయసువారు. కృష్ణా, గుంటూరు, పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన అన్నితరగతుల బాలురూ ఉన్నారు.

వీరికి సేమనులో సమాజశాఖ కన్వీనరు శ్రీ కొడాలి వెంకటరత్నం, కాసవ సభ్యుడు శ్రీ పేటబాపయ్య, శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ప్రభృతులు పిడ్కోలు ఇచ్చారు.

న్యూఢిల్లీ, మే 20: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్‌ద్వారా అధ్యక్షుడు కెనెడీకి ఒక తివాచీని బహూకరించారు.

దక్షిణ కొరియా:

జనరల్ చాంగ్ ప్రధానిగా సైనిక మంత్రిమండలి ఏర్పాటు

పాతప్రధాని, మంత్రుల అరెస్టు: అధ్యక్షుని రాజీనామా ఉపసంహారం

సియోల్, మే 20: దక్షిణకొరియా ప్రభుత్వాధికారం వహించిన సేనాపతులబృందం ఇవ్వాళ 13 మంది సేనాపతులతో ఒక మంత్రిమండలిని ఏర్పాటుచేసింది.

గత మంగళవారంనాటి తిరుగుబాటుకు నాయకుడైన జనరల్ చాంగ్ చాంగ్ ప్రధాని, రక్షణమంత్రి పదవులను వహించారు.

పదభ్రష్టుడైన ప్రధాని డా॥ జాన్ చాంగ్ సీ, ఆయనతో టి మంత్రులు 11 మందినీ ఇవ్వాళ అరెస్టుచేశారు.

అధ్యక్షపదవికి నిన్న రాజీనామా ఇచ్చిన శ్రీ పోసున్ యున్, తాము మనస్సు మార్చుకొన్నారనీ సేనానాయకుల కోరికపై తిరిగి ఆ పదవిని వహిస్తున్నారనీ ఇవ్వాళ ప్రకటించారు.

కొత్త మంత్రులతో సహకరించనిరాకరించారనే ఆరోపణపై మరికొందరు సేనాపతులను ఇవ్వాళ అరెస్టుచేసినట్లు తెలిసింది. దీనితో ఇట్లా అరెస్టుఅయిన వారు 12 మంది అయారు.

సైనిక మంత్రిమండలిని నియమించటానికి ముందుకు, తిరుగుబాటు నిర్వహించిన సేనాపతులబృందం తమకు 'విప్లవమండలి' అని లోగడ పెట్టుకొన్న పేరును 'సర్వాధికార మండలి'గా మార్చివేసుకొన్నది.

ఈ సర్వాధికారమండలి ఇవ్వాళ జాతీయ పార్లమెంటునుకూడా రద్దుచేసి, పనికట్టి ప్రభుత్వ వ్యవస్థతాలూకు అవశేషాన్ని కూడా తుడిచిపెట్టింది.

దేశంలో ప్రభుత్వ కార్యాలయాలూ, ఉద్యోగులూ సంవత్సరంలో రెండు రోజులూ పనిచేయాలనికూడా ఈ మండలి ఆజ్ఞాపించింది. రేపు ఆదివారం మే మొట్టమొదటిసారి అన్ని కార్యాలయాలూ తెరచి వుంటాయి.

అమెరికా మద్దతుగురించి ఆశ

అమెరికా ఇక తమ ప్రభుత్వాన్ని సమర్థిస్తుందని ఆశిస్తున్నట్లు సైనికమంత్రి మండలికి ప్రధానిత్వం వహించిన జనరల్ చోయాంగ్ చాంగ్ అన్నారు.

దక్షిణ కొరియాలో నిజమైన ప్రజాస్వామ్య సంస్థలను స్థాపించటానికి ఇదే ఉత్తమ మార్గమనికూడా ఆయన విలేకరులతో కాంగ్రెస్ ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ అన్నారు.

తిరుగుబాటు సమయంలో అమెరికా ఈ జరిపిన అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకొన్నదంటారా అని అడగగా 'లేదు' అని ఖచ్చితంగా చెప్పాడు. సౌగ్యమైన పంటనే పరిపాలనను పౌర ప్రభుత్వానికి అప్పగించటం మవుతుందని కూడా ఆయన అన్నారు.

శస్త్రచికిత్సాపరికరాల కర్మాగారం

అడయారులో ఏర్పాటు: ప్లానులు సిద్ధం

న్యూఢిల్లీ, మే 19: మద్రాసులో అడయార్ నదీతీరంలో శస్త్రచికిత్సా పరికరాల కర్మాగారం స్థాపనకు సంబంధించిన వివరాలన్నిటినీ మాస్కోలోని 'జిప్రోస్టాంకో' సంస్థవారు పూర్తి చేసినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. ఈ కర్మాగారంలో రెండు విశాలమైన కార్యాలయాలు వుంటాయి. సంవత్సరానికి 180 రకాల పరికరాలను తయారుచేస్తారు.

ఒక సముచిత బహుమతి